# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 422 ఎడిటర్ : బజ్జూర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.26.07.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి





## బీసీలకు 42% రిజర్వేషన్లపై ఉత్కంఠ నేడే క్యాబినెట్ కీలక భేటీ



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 25**

స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల ఖరారుకు హెచ్ సి విధించిన గడువు నేటితో ముగియనుండటంతో ఇవాళ నిర్వహించే క్యాబినెట్ భేటీ కీలకంగా మారింది. బిసిలకు 42% రిజర్వేషన్లపై ప్రభుత్వం పంపిన ఆర్డినెన్స్ ఫైల్ గవర్నర్ వద్ద పెండింగ్లోనే ఉంది. దానికి ఆమోదం లభించకపోతే ఎలా ముందుకెళ్లాలనే దానిపై నిపుణులతో సర్కార్ చర్చిస్తోంది. అటు ఆమోదం లభిస్తే రిజర్వేషన్లపై ఉత్తర్వులిచ్చి ఎన్నికల షెడ్యూల్ ప్రకటించేందుకు ఈసీ సిద్ధంగా ఉంది.

## రేపు సింగపూర్కు సీఎం చంద్రబాబు



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 25**

ఏపీ ముఖ్యమంత్రి సీఎం చంద్రబాబు మంత్రులతో కలిసి రేపు సింగపూర్కు వెళ్లనున్నారు. ఇవాళ ఉదయం 11.30 గంటలకు సచివాలయంలో సింగపూర్ పర్యటన, పీ4పై సంబంధిత అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించనున్నారు. సాయంత్రం 5.40 గంటలకు హైదరాబాద్ చేరుకుని రేపు హైదరాబాద్ నుంచి సింగపూర్ వెళ్లనున్నారు.

## మణిపుర్లో రాష్ట్రపతి పాలన పొడిగింపు



**ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 25**

మణిపుర్లో సీఎం బీరెన్ సింగ్ రాజీనామాతో ఈ ఏడాది ఫిబ్రవరి 13న కేంద్రం రాష్ట్రపతి పాలన విధించిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిని పొడిగిస్తూ పార్లమెంటులో కేంద్రం తీర్మానం చేసింది. ఈ మేరకు ఆరు నెలల పొడిగింపునకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీర్మానం ప్రవేశపెట్టగా ఆమోదం తెలిపింది. దీంతో ఫిబ్రవరి 2026 వరకు రాష్ట్రపతి పాలన కొనసాగనుంది.

## మాల్దీవులుకు రూ.4,850 కోట్ల రుణం

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

మాలే : మాల్దీవులుకు రూ.4,850 కోట్ల రుణం (లైన్ ఆఫ్ క్రెడిట్)ను భారత్ ప్రకటించింది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాలు చర్చలు ప్రారంభించాయి. రెండు రోజుల పర్యటన కోసం శుక్రవారం ఉదయం ఇక్కడకు చేరుకున్న ప్రధాని నరేంద్ర మోడీకి వెలెనా ఎయిర్‌పోర్టులో మాల్దీవులు అధ్యక్షులు మహ్మద్ ముయిజ్జు, మంత్రులు స్వాగతం పలికారు. సైనికుల నుంచి మోడీ గౌరవ వందనం స్వీకరించారు. విమానాశ్రయంలో తనను కలిసి ప్రవాస భారతీయులతో మోడీ మాట్లాడారు. అనంతరం అధ్యక్షుడు ముయిజ్జుతో ద్వైపాక్షిక చర్చల్లో మోడీ పాల్గన్నారు. మంత్రుల స్థాయిలోనూ చర్చలు జరిగాయి. అనంతరం మోడీ మీడియాతో మాట్లాడుతూ ఇరుదేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన చర్చలు ప్రారంభమైనట్లు తెలిపారు. ద్వైపాక్షిక పెట్టుబడుల ఒప్పందం ఖరారుకు ఇరు దేశాలు కృషి చేస్తున్నాయని చెప్పారు. రక్షణ, భద్రతా రంగంలో పరస్పర సహకారం పరస్పర విశ్వాసానికి నిదర్శనమని అన్నారు. మాల్దీవులు తన రక్షణ సామర్థ్యాలను బలోపేతం చేసుకోవడానికి భారత్ ఎల్లప్పుడూ మద్దతు ఇస్తుందని తెలిపారు. మాల్దీవులు అధ్యక్షుడు ముయిజ్జు మాట్లాడుతూ ఇరు దేశాల మధ్య స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం చర్చలు ప్రారంభమయ్యాయని అన్నారు.

## ప్రజల గొంతుకై ప్రశ్నిస్తే అనాటి బి ఆర్ ఎస్ కేసులు పెట్టి కోర్టుల చుట్టూ తిప్పుతుంది మంత్రి సీతక్క

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 25**




కరోనా వ్యాధిని ఆరోగ్యశ్రీలో చేర్చాలని ఇందిరా పార్క్ వద్ద ఏప్రిల్ 2021లో మంత్రి సీతక్క నిరసన దీక్ష చేపట్టిన తరుణంలో గత బి ఆర్ ఎస్. ప్రభుత్వము తమపై అక్రమ కేసులు బనాయించి కోర్టుల చుట్టూ తిప్పుతోందనీ అన్నారు. కోర్టుల మీద పూర్తి విశ్వాసం ఉంది మేము ఎలాంటి తప్పు చేయలేదు కాబట్టి నిర్దోషులుగా నిరూపించుకుంటామని పేర్కొన్నారు. నాతోపాటు, ఎన్ ఎస్ యు ఐ అప్పటి రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరు వెంకట్, హైదరాబాద్ ఇండస్ట్రీ అధ్యక్షుడు అభిజిత్ తో పాటు ఎన్ ఎస్ యు ఐ.కార్యకర్తలపై కేసులు పెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. కరోనాతో పేద ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్న సందర్భంలో ఆస్తులు అమ్ముకొని లక్షలు ఖర్చుచేసి చికిత్స చేసుకోవాల్సి వస్తోంది అన్న ఆవేదనతో మేము దీక్ష నిర్వహించామన్నారు. ప్రజల బాధలు చూడలేక మేము అప్పుడు నిరసన దీక్ష చేపట్టాము, అయితే మా మీద కక్ష కట్టిన ప్రభుత్వం మేము కరోనాను వ్యాప్తి చేస్తున్నామని తప్పుడు కేసులు నమోదు చేసింది గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం. కరోనాకాలంలో ఇంటింటికి తిరిగి ప్రజలకు భరోసా కల్పించి అండగా నిలిచిన చరిత్ర మాది అలాంటి మాపై కరోనాను వ్యాప్తి చేస్తున్నామని కె సి ఆర్ కేసులు నమోదు ఎంతవరకు సమంజసం అని అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో లక్షలు వెచ్చించలేక కరోనాతో ఎందరో ప్రాణాలు కోల్పోయారు, అందుకే కరోనాను ఆరోగ్యశ్రీలో చేర్చి వారి ప్రాణాలు కాపాడాలన్న ఉద్దేశంతో ధర్నా చేపట్టాము,ఇదే విషయాన్ని మా తరఫున సీనియర్ న్యాయవాదులు కృష్ణ కుమార్ గౌడ్, ఎస్ఎస్ రావు, నరేందర్ వాదనలు వినిపించారు మా వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణను ఆగస్టు 13 కు వాయిదా వేసిందనీ తెలిపారు. కెసిఆర్ తప్పుడు కేసుల కారణంగానే కోర్టుల చుట్టూ తిరగాల్సి వస్తోందనీ అన్నారు.

## శ్రీలక్ష్మిని విచారించాల్సిందే హైకోర్టు తీర్పు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ 25**

కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్‌రెడ్డి నేతృత్వంలో జరిగిన ఓబులాపురం మైనింగ్ అక్రమాల వ్యవహా రంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐఏఎస్ అధికారి శ్రీలక్ష్మిని విచారించాల్సిందేనని.. ఆమె పాత్ర సుస్పష్టంగా ఉందని.. తెలంగాణ హైకోర్టు స్పష్టం చేసింది. ఆమెను విచారించేందుకు సీబీఐ, ఈడీలకు అవకాశం కల్పిస్తున్నట్టు తేల్చి చెప్పింది. వాస్తవానికి ఇదే కోర్టు గతంలో గనుల కేసులో శ్రీలక్ష్మికి ప్రమేయం లేదని తేల్చి చెప్పింది. దీంతో ఆమెను కేసు నుంచి తప్పించాలని సీబీఐ, ఈడీలకు కూడా ఆదేశాలు జారీ చేసింది.

అయితే.. సీబీఐ, ఈడీలు.. ఈ ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిని విచారించిన సుప్రీంకోర్టు రెండు మాసాల కిందట.. ఈ కేసులో శ్రీలక్ష్మి పాత్ర స్పష్టంగా ఉందని తెలుస్తోందని.. ఆమెను కేసు నుంచి ఎలా తప్పిస్తారని.. ప్రశ్నించింది. మరోసారి దీనిపై హైకోర్టు విచారణ చేసి.. ఆదేశాలు ఇవ్వాలని తెలిపింది. దీంతో హైకోర్టులో మరోసారి శ్రీలక్ష్మి.. తనను ఈ కేసు నుంచి తప్పించాలని కోరుతూ.. రివిజన్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే.. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో శ్రీలక్ష్మి కేసును విచారించాల్సిందేనని హైకోర్టు స్పష్టం చేసింది.

సీబీఐ వాదనలు వినకుండా గతంలో ఇచ్చిన ఉత్తర్వులను ఉపసంహరించుకుంటున్నామని హైకోర్టు పేర్కొంది. ఈ




నేపథ్యంలో ఆమె పాత్రను మరోసారి నిగూఢంగా విచారించాల్సిందేనని తేల్చి చెప్పింది. తాజాగా మరోసారి ఈ కేసును విచారించిన హైకోర్టు.. శ్రీలక్ష్మిని విచారించాల్సిందేనని పేర్కొంది. ఈ మేరకు అదికారులకు అన్ని అనుమతులు ఇస్తున్నామని తెలిపింది.

కాగా.వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో కేటాయించిన ఓబులాపురం మైనింగ్ కు సంబంధించి.. శ్రీలక్ష్మి అన్ని అనుమతులు ఇచ్చారని.. ఆమె ఉద్దేశ పూర్వకంగానే ఈ అక్రమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారన్నది సీబీఐ చేసి ఆరోపణ. అయితే.. ప్రభుత్వం తీసుకున్న విధాన పరమైన నిర్ణయాలకు మాత్రమే తాను అనుమతి ఇచ్చానని, అధికారిగా తన పాత్ర పోషించానని శ్రీలక్ష్మి చెబుతున్నారు. అందుకే.. ఈ కేసు నుంచి తనను తప్పించాలని కోరుతున్నారు.

## దటీజ్ రేవంత్ రాజకీయం అలా చేస్తారంతే!

**హైదరాబాద్ నివాస్ న్యూస్**

జూలై 25 రేవంత్ రెడ్డిని రాజకీయంలో గెలవడం అంత ఈజీ కాదని చాలా సింపుల్ గా మరోసారి నిరూపించారు. కాంగ్రెస్ హైకమాండ్ ఆయనపై అసంతృప్తితో ఉందని.. బీఆర్ఎస్ నేతలు చెప్పుకుంటున్నారు. అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదని.. ఫోటోలు కూడా దిగడం లేదని .. పలుకుబడి అంతా పోయిందని సంబరపడిపోతున్నారు. కాంగ్రెస్ పార్టీని కొంత మంది రేవంత్ వ్యతిరేకులు కూడా అదే అనుకుంటున్నారు. ఇటీవల రేవంత్ ను మార్చడానికి హైకమాండ్ అభిప్రాయ సేకరణ చేసిందన్న ప్రచారమూ జరిగింది. కానీ అవన్నీ రాజకీయంలో భాగమేనని .. రేవంత్ పట్టు ఏ మాత్రం తగ్గదని.. తగ్గకుండా చూసుకుంటారని మరోసారి నిరూపించుకున్నారు.



తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కులగణనను రాహుల్ గాంధీ అద్భుతంగా చూస్తున్నారు. ఈ క్రెడిట్ అంతా రేవంత్ రెడ్డికే ఇచ్చారు. రేవంత్ రెడ్డితో సమావేశానికి రాహుల్ ఇష్టడటం లేదని బీఆర్ఎస్ నేతలు అనుకుంటున్నారు. కానీ ఢిల్లీలో జరిగింది వేరు. అదే సమయంలో రేవంత్ రెడ్డి తన విధేయతా ప్రదర్శనకు ఏ మాత్రం తగ్గలేదు. రాహుల్, ప్రియాంక ల ముందు తనకు సోనియాపై ఉన్న విధేయతను చూపించారు. ఆమె నుంచి వచ్చిన లేఖ తనకు ఆస్కార్, నోబెల్ కంటే ఎక్కువ అని.. చెప్పి వారి మనసుల్ని గెల్చుకున్నారు. తర్వాత రేవంత్ కు..రాహుల్ ప్రత్యేకంగా లేచి నిలబడి మరీ షేక్ హ్యాండ్ ఇచ్చారు.

రేవంత్ రెడ్డి సీఎంగా ఉన్నారు. ఆయనకు పాలనా పరంగా బాధ్యతలు ఉంటాయి. కేంద్రం నుంచి సహకారం అవసరం. అందు కోసం కేంద్రంతో ఆయన సంప్రదింపులు ఎక్కువగానే ఉన్నాయి. ఇతర కాంగ్రెస్ ముఖ్యమంత్రుల కంటే చాలా ఎక్కువగా కేంద్ర మంత్రుల్ని కలుస్తున్నారు. పాలనా పరంగా కేంద్రంపై చేస్తున్న ఆరోపణలు తక్కువ. రాజకీయంగా మాత్రం బీజేపీని వదిలి పెట్టడం లేదు. అయినా పాలనా పరంగా చొరవ తీసుకుంటూ ఉండటంతో ఆయన బీజేపీ దారిలోకి వెళు తున్నారని ప్రచారం చేస్తూ వస్తున్నారు. ఫిర్యాదులు చేస్తున్నారు.కానీ ఏం చేసినా..దాన్ని సరైన విధంగా మలచుకోవడం ఎలాగో తనకు తెలుసని రేవంత్ నిరూపించారు. హైకమాండ్ వద్ద రేవంత్ పలుకుబడి తగ్గిపోయిందని.. ఆశలు పెట్టుకున్న వారు ఇక.. ఆశలు వదిలేసుకుని రేవంత్ దారిలో నడిస్తే.. వారికి రాజకీయ భవిష్యత్ ఉంటుందన్న సంకేతాలు ఇచ్చేశారు. అందుకే దటీజ్ రేవంత్

## తెలంగాణ క్యాబినెట్ సమావేశం వాయిదా



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 25**

ఐదుగురు మంత్రులు అందుబాటులో లేకుండా ఢిల్లీలోనే ఉండటంతో వాయిదా ఇవాళ జరగవలసిన క్యాబినెట్ సమావేశాన్ని ఈ నెల 28న మధ్యాహ్నం 2 గంటలకు నిర్వహించాలని నిర్ణయం ఓ బి సి సమావేశంలో పాల్గొనేందుకు ఢిల్లీకి వెళ్లిన మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ, వాకిటి శ్రీహరి ఢిల్లీలోనే ఉన్న డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, ఇరిగేషన్ మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి

## బ్రిటన్‌తో ఒప్పందం.. ప్రజారోగ్యానికి దెబ్బ

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : బ్రిటన్‌తో ప్రధాని నరేంద్ర మోడి కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం భారతీయుల ప్రజారోగ్యాన్ని దెబ్బతీయనుందనే ఆందోళనలు నెలకొన్నాయి. ఈ ఒప్పందం బ్రిటన్ నుండి బిస్కెట్లు, చాక్లెట్లు, సాఫ్ట్ డ్రింక్స్ వంటి అధిక కొవ్వు, చక్కెర, ఉప్పు (హెచ్ఎఫ్ఎస్ఎస్) ఉత్పత్తులను సుంకం లేకుండా దిగుమతి చేసుకోవడానికి అనుమతించింది. దీనివల్ల ఈ ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి. తక్కువ ధరలు, మార్కెటింగ్, ప్రకటనల ప్రచారాలతో ఈ ఉత్పత్తుల వినియోగం అమాంతం పెరిగే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఇవి ముఖ్యంగా ఊబకాయం, మధుమేహం వంటి జీవనశైలి వ్యాధులను పెంచే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

# ఆర్కే ఫౌండేషన్ వారి సహకారంతో అనాధ మృతదేహానికి అంత్యక్రియలు.




నివాస్ న్యూస్ ప్రతినిధి

గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో(HIV) బాధపడుతూ తుదిశ్వాస విడిచిన మతిస్థిమితం లేని గుర్తుతెలియని వ్యక్తి అంత్యక్రియలను ఆర్కే ఫౌండేషన్ . డాక్టర్ దోర్నాల రామకృష్ణ జ్యోతి సుదర్శన్ గార్ల సహకారంతో అంత్యక్రియలు నిర్వహించారు.ఎన్నో మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించి ఎంతోమందికి సహాయం అందిస్తున్న ఆర్కే ఫౌండేషన్ వారికి మరియు అంత్యక్రియలకు సహాయం అందించిన దాతలకు ఆర్కే ఫౌండేషన్ నిర్వాహకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఆర్కే ఫౌండేషన్ .7702649709.

# కర్ణాటక ఆర్టీసీ బస్సులు కున్సి చెక్పోస్ట్ వద్ద ఆపాలి

## బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.క్రిష్ణ మండలం కున్సీ గేట్ దగ్గర గ్రామం నుండి రాయచూరు, యాదగిరి వెళ్లే ప్రయాణికుల సౌకర్యార్థం కర్ణాటక ఆర్టీసీ బస్సు లు ఆపకుండా తీవ్ర ఇబ్బందులు కల్గిస్తున్నారని, తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల్లో ఉన్న కున్సీ అలంపల్లి, చేగుంట గ్రామాల నుండి అనునిత్యం వాణిజ్య, వ్యాపార, విద్య, ఆరోగ్య అవసరాల నిమిత్యం రాయచూరు, యాదగిరి, శక్తి నగర్, గుల్బర్గా తదితర పట్టణాలకు వందలాది మంది వెళ్తారని, అయినా కూడా కర్ణాటక ఆర్టీసీ అధికారులు నిర్లక్ష్యం వహించి ఇక్కడ స్టాప్ ఇవ్వకుండా ఇబ్బందులు కల్గిస్తున్నారని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. నల్లే నర్సప్ప అన్నారు.ఈ విషయం రాయచూరు, యాదగిరి ఆర్టీసీ. డిపో మేనేజర్ ల దృష్టికి అఖిల పక్షం నాయకులు తీసుకు వెళ్లిన కూడా ఫలితం లేనందున ధర్నాకు దిగడం జరిగిందని. ఈ నిరసన ఇంతటితో ఆగకుండా భవిష్యత్ కార్యాచరణ ప్రకటించి అధికారులు దిగి వచ్చి బస్సుల స్టాప్ ఇచ్చేవరకు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి మొత్తం స్టాంబింప చేస్తామని నల్లే నర్సప్ప అన్నారు.కార్యక్రమం లో మహిళలు, అఖిల పక్షం నాయకులు మాజీ ఎంపీపీ లింగప్ప, మాజీ సర్పంచ్ ధర్మరాయ, మాజీ ఉపసర్పంచ్ బాలరాజ్,కాంగ్రెస్ నాయకులు పల్లె సురేష్, శరణప్ప గౌడ, ఖందొడ్డి నారాయణ, మల్లనగౌడ్, మహాదేవ్,చందు, సాయిబాన్న, బలేం కిష్టప్ప, శామ్ గౌడ, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# మహిళ కానిస్టేబుల్కు సన్మానం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా.మక్తల్ మండలంలో. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా కానిస్టేబుల్ చైతన్యను శుక్రవారం పోలీస్ అధికారులు చీర, పండ్లు, పూలు అందించారు. గర్భిణిగా ఉంటూ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ సెలవుల్లో వెళ్తుండటంతో ఆమెను సన్మానించినట్లు సీఐ రామ్ లాల్ చెప్పారు. గర్భిణిగా ఉంటూ ఏడు నెలలుగా విధులు నిర్వహించడం పట్ల ఆమెను అభినందించారు. కార్యక్రమంలోఎస్ఐ భాగ్య లక్ష్మీరెడ్డి, రేవతి, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

# పొగాకంతా కొనకుంటే ఉద్యమం : సిపిఎం

నివాస్ న్యూస్ ప్రతినిధి

పెదకాకాని : పొగాకు కొనుగోలు కేంద్రాలు పెంచి, రైతుల వద్ద ఉన్న పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేయాలని, లేకుంటే ఉద్యమిస్తామని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పాశం రామారావు అన్నారు. పెదకాకానిలోని కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం పరిశీలించారు. పొగాకు అమ్ముకోవడానికి వచ్చిన ప్రత్తిపాడు మండలం పాతమల్లాయి పాలెం, తిక్కిరెడ్డిపాలెం, మేడావారిపాలెం, వంగిపురం, తిమ్మాపురం, ప్రత్తిపాడు రైతులు, బయ్యర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు తమ ఆవేదనను సిపిఎం నాయకుల వద్ద వెళ్లబోసుకున్నారు. నానా తంటాలు పడి సాగు చేసిన పొగాకును మద్దతు ధర కల్పించపోగా నాణ్యతా ప్రమాణాల పేరుతో వెనక్కు పంపుతున్నారని అన్నారు.

# ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన సీరోల్ ఎస్సై



సిరోల్. జూలై 25(నివాస్ న్యూస్) మండలానికి నూతన ఎస్సైగా నియమితులైన గండ్ర సంతోష్ డోర్నకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రనాయక్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ రామచంద్రనాయక్ ఎస్సై గండ్ర సంతోష్ కు శుభాకాంక్షలు తెలియజేశారు మండలంలో శాంతి భద్రతలు కాపాడుతూ, ప్రజలకు న్యాయం అందేలా విధులను నిర్వహించాలని సూచించారు. ప్రజలతో సమానంగా, న్యాయంగా వ్యవహరించి పోలీసు వ్యవస్థపై నమ్మకాన్ని పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు.శాంతియుత సమాజ నిర్మాణానికి పోలీసుల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.ప్రజల సేవలో నిబద్ధతతో పని చేయాలని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణకు కృషి చేయాలన్నారు.సంతోష్ మాట్లాడుతూ ఎమ్మెల్యే సూచనలను స్వీకరించి,ప్రజలకు అందుబాటులో ఉండే పోలీసు అధికారిగా విధులు నిర్వహిస్తానని హామీ ఇచ్చారు.

# ఏజెన్సీ ప్రాంతం సమస్యలు మరియు రైతు సమస్యలను తీర్చండి :సేవాలాల్ సేన భద్రాది జిల్లా అధ్యక్షుడు శివ నాయక్



నివాస్ న్యూస్ టేకులపల్లి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం కమిటీ మరియు మండల సేవాలాల్ సేన అధ్యక్షులు,భూక్య దేవ్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో సదస్సు ఆధ్వర్యంలో రైతు సదస్సు నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి ఉద్దేశించి సేవాలాల్ సేన భద్రాది జిల్లా అధ్యక్షుడు శివ నాయక్ మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో అనేక సమస్యలు ఉన్నాయి, రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ చేయాలని, యూరియా కోసం లైన్లు కట్టకుండా మండలానికి రెండు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, రైతులకు ఇబ్బంది పడకుండా చూడాలని అధికారులను రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతా ఉన్నము,అదేవిధంగా పోడు భూములకు సర్వే జరిగి కొంతమందికి పట్టాలు రాని వాళ్ళు కొంతమంది,పోడు భూములు పట్టాలు ఉన్నవాళ్లకు కరెంట్ లైన్ బోర్లు వేయించిన వాళ్లకు ఫారెస్ట్ అధికారులు ఇబ్బందికి గురి చేస్తా ఉన్నారు.అలాంటి ఇబ్బంది జరగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వానికి కోరుతున్నాము,అదేవిధంగా దేశానికి అన్నం పెట్టే అన్నదాతలు నేడు పుట్టేడు కష్టాలతో ఆర్థికగా భారంతో ఉన్నారని ఆయన పేర్కొన్నారు. కొంతమంది యూరియా మందు కట్టాలను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొన్ని, మండలాల్లో కొంతమంది దళారీ వ్యవస్థ ఏర్పడి యూరియా మందు కట్టలు బ్లాక్ లో నిలువ చేసుకొని 400 లకు అమ్ముతావున్నారు రైతులకు మోసం చేస్తా ఉన్నారు.అధికార యంత్రాంగం స్పందించి రైతులకు న్యాయం చేయాలని కోరుతున్నాము,లేని ఎడల ఏవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భూక్య దేవ్ సింగ్ నాయక్, రాజా నాయక్, సునీల్ నాయక్, రూపుల నాయక్,మానిసింగ్ నాయక్, లచ్చు నాయక్,నరేష్ నాయక్, కుమార్ నాయక్ తదితరులు రైతులు పాల్గొన్నారు

# ఉచిత వైద్య శిబిరం ప్రారంభం.



నివాస్ న్యూస్.ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.క్రిష్ణ మండలం కున్సీ కస్తూర్ రాజ్ మోక్ష ఆరాధన ట్రస్ట్ లో శ్రీ విజయ్ రాజ్ తిలక్ సూరీశ్వర్ జీ మహారాజ్ యొక్క మొదటి పుణ్య తిథి సందర్భంగా ఆయుష్ శాఖ యాదగిరి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం ప్రారంభోత్సవంలో ట్రస్ట్ అధ్యక్షుడు శ్రేణిక్ కుమార్ దొక గ్రామ పెద్దలు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాజప్ప గౌడ, బీజేపీ ఉమ్మడి మండల అధ్యక్షులు నల్లే నర్సప్ప మాజీ ఎంపీటీసీ రాంచందర్, మాజీ సర్పంచ్ లు ధర్మరాయ, సోంశేఖర్ గౌడ, శివరాజప్ప సౌకరి,పిట్టల సిద్దప్ప మాస్టర్, దుకాణం రాంచదర్ మాస్టర్, దుకాణం నాగేందర్,,రుద్రప్ప సౌకరి, జయప్ప గౌడ, పిట్టల చంద్రశేఖర్, సుదర్శన్, బన్నప్ప సౌకరి, జెగ్గిలి హన్మంతు,ట్రస్ట్ సభ్యులు భరత్ సెట్, లల్చంద్, కిరణ్, సెట్ గ్రామ పెద్దలు అఖిల పక్షం నాయకులు వైద్య సిబ్బంది. ఉన్నారు.

# ఓటు అమ్మితే కూలిపోయేది మన కుటుంబమే..!

## ఓటు అమ్మడం చిన్న తప్పు కాదు - పెద్ద పాపం..!

## "ఓటు అమ్ముకుంటే - నీతిని చంపినట్టే!"

## "ఓటు ఓ ఆయుధం - దాన్ని విక్రయించొద్దు!"

## "ధనం కాదు - ధర్మం కోసమే ఓటు!"

## "నీ ఓటు నీ బానిసత్వానికి కాదు - నీ విముక్తికి మార్గం కావాలి!"

## వెయ్యి రూపాయల నోటుకు ఓటు వేస్తే, గ్రామ అభివృద్ధి నాశనం

నివాస్ న్యూస్ హైదరాబాద్ ప్రతినిధి జులై 25:

నీ ఓటు = నీ పిల్లల భవిష్యత్ ం నీ గ్రామ అభివృద్ధి

ఓటు అంటే ఏమిటి?

ఓటు మన జీవితాల్ని చీకటి నుండి వెలుగుకి నడిపే బలమైన ఆయుధం

రాజ్యాంగం ఇచ్చిన అత్యంత పవిత్రమైన హక్కు

తల్లిదండ్రుల త్యాగానికి ప్రతిఫలం – పిల్లల భవిష్యత్‌కు పునాది

ఓటు అమ్మితే ఏమౌతుంది?

ప్రజా సేవ కాదు – లంచం కోసమే నాయకత్వం

వినిపించదు నీ బాధ – నీ ప్రశ్నించగల హక్కే పోతుంది

నాయకుల వెంబడి తిరగాల్సిన దుర్గతి – అభివృద్ధి లేదు, బాధలే మిగులుతాయి

ఓటుకు నైతికత ఎందుకు అవసరం?

నైతికత అంటే మంచి చెడు తేడా తెలిసిన శక్తి

తల్లి తినకపోయినా పిల్లల్ని తినిపిస్తుంది – అదే త్యాగ నైతికత

ఓటరు నైతికత: ధనానికి తలవంచకుండా ధర్మానికి ఓటు వేయడం

మార్పు కోసం మార్గాలు:

1. ఓటు అమ్మకాన్ని తప్పు కాదు – పాపంగా చూడండి



2. తినే నాయకుడికి కాదు – ధర్మవంతుడికి ఓటు

3. "ఎవరు ఉద్యోగం ఇస్తారు?" కాదు – "ఎవరు నీతిగా పాలిస్తారు?" అనేది ప్రశ్న

చుంచు కుమార్ ప్రజా పిలుపు: "ఓటును అమ్మితే మన ఇంటి దీపాన్ని మనమే ఆర్పినట్టే!"

"ఓటు వేయడం ఓ పండుగ – దానిని ధైర్యవంతులా జరుపుకుందాం!"

# భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు.





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 25 నివాస్ న్యూస్ ప్రతినిధి:– భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టరు విజయేందర్ రెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు శుక్రవారం భూభారతి, రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తు ల పరిష్కార దిశలో భాగంగా ఆర్డిఓ కీసర కార్యాలయాన్ని అదనపు కలెక్టరు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ భూభారతి ఆన్ లైన్ ద్వారా, రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు దారులు ఇచ్చిన దరఖాస్తు లు ఎంత వరకు పరిష్కారమయ్యాయని ఆర్డిఓ ఉపేందర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తుల పరిష్కారానికి అవుతున్న జాప్యానికి గల కారణాలను పరిశీలించారు. సాంకేతిక పరమైన ఏమైన ఇబ్బందులు ఉన్నట్లయితే వెంటనే క్లియర్ చేసుకోవాలని, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను అదనపు కలెక్టరు పరిశీలించారు....

# భగత్ సింగ్ నగర్ లో ఉండే స్లమ్స్ ఏరియాలను గుర్తించి అక్కడ చిన్న చిన్న ఇళ్లలో ఉండే వారికి ప్రభుత్వప జి ప్లస్ 3,4 అంతస్తులలో పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు వారిని ఒప్పించేందుకు అదనపు కలెక్టరు పర్యటించారు.....





మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జులై, 25 నివాస్ న్యూస్ ప్రతినిధి:– చాలీ చాలని ఇళ్లలో ఉంటూ అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నవారికి జి ప్లస్ 3 పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, అందుకు మీరు ఒప్పుకుంటే చాలాని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపవు కలెక్టర్ రాధికగుప్తా తూంకుంట, ఫిర్యాధిగూడ మండలాలోని ప్రాంత ప్రజలకు వివరించారు. శుక్రవారం ఫిర్యాధిగూడ మండలంలోని భగత్ సింగ్ నగర్ లో ఉండే స్లమ్స్ ఏరియాలను గుర్తించి అక్కడ చిన్న చిన్న ఇళ్లలో ఉండే వారికి ప్రభుత్వప జి ప్లస్ 3,4 అంతస్తులలో పక్కా ఇళ్లు నిర్మించి ఇచ్చేందుకు వారిని ఒప్పించేందుకు అదనపు కలెక్టరు పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న చిన్న స్థలాలలో ఉంటూ ఇబ్బంది పడే మీకందరికి ప్రభుత్వం పక్కా ఇళ్లు కట్టించి అవసరమైన మౌళిక వసతులతో పాటు విద్యా, వైద్య సదుపాయాలను కూడ కల్పింస్తుందని స్థానిక ప్రజలకు తెలిపారు. అక్కడి ప్రజలతో మాట్లాడి వారికి ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును, మహిళా సంఘల ద్వారా ఏర్పాటు చేసిన ఫుడ్ స్టాల్స్ ను సందర్శించారు. అక్కడే అదనపు కలెక్టరు మొక్కను నాటారు.ఈ పర్యటనలో శామీర్ పేట్ మేడిపల్లి తహసీల్దార్లు యాదగిరిరెడ్డి, హాసీనా, మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నర్సరీ చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు

సత్తెనపల్లి రూరల్ : మిర్చి నర్సరీ నిర్వాహకులు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని, నర్సరీ చట్టాన్ని అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సత్తెనపల్లి ఉద్యానవన శాఖ అధికారి ఎన్.సురేష్ హెచ్చరించారు. సమగ్ర ఉద్యాన అభివృద్ధి మిషన్ పథకంలో భాగంగా మిర్చి నారు పెంపకంపై మండలంలోని ధూళిపాళ్ల రైతుసేవా కేంద్రంలో రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. ధూళిపాళ్ల, కంకణాలపల్లి గ్రామాల్లోని నర్సరీలను పరిశీలించి మిర్చి నారు పెంపకంలో తీసుకోవాల్సిన మేలైన యాజమాన్య పద్ధతుల గురించి నర్సరీ యజమానులకు వివరించారు. విత్తన శుద్ధి కోసం సెంటు నారుమడికి 1.5 కిలోల భాస్వరం, కిలో వేప పిండి, 80 గ్రాముల పిప్రోనిల్ ఉపయోగించాలని సూచించారు. వైరస్ తెగులు నివారణకు ట్రైసోడియం ఆర్థో పాస్పేట్ ద్రావణంలో విత్తనాలను నానబెట్టి వాడాలన్నారు. రసం పీల్చే పురుగుల నివారణకు పిప్రోనిల్ లేదా స్పైనోసాడ్ పురుగు మందులను 0.3 గ్రాములు ఒక లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారి చేయాలన్నారు. ఉద్యాన అధికారి సురేష్ మాట్లాడుతూ నర్సరీ చట్టం 2010 గురించి నర్సరీ యజమానులకు అవగాహన కల్పించారు.

# ఏపి, తెలంగాణ రాష్ట్రాల రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎదురుదెబ్బ



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 25

నియోజకవర్గాల పునర్విభజన కోసం దాఖలైన పిటిషన్ కొట్టివేసిన సుప్రీం కోర్టు. నూతన నియోజకవర్గాలపై ఆశలుపెట్టుకున్న నాయకుల ఆశలపై నీళ్లు చల్లిన సుప్రీం కోర్టు ధర్మాసనం


# మంచిర్యాల పోలీస్ శాఖ ప్రతిష్ట పెంపొందించాలి



మంచిర్యాల జిల్లా నివాస్ జూలై 25

పోలీస్ అధికారులు సమన్వయంతో పనిచేసి పోలీస్ శాఖ ప్రతిష్టను పెంపొందించాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ జూ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సైబర్ నేరాల నియంత్రణపై దృష్టి సారించి ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికలు సజావుగా సాగేందుకు ఇప్పటినుంచే చర్యలు తీసుకోవాలని పాత నేరస్తులు, రౌడీ శీటర్లపై కఠినంగా వ్యవహరించాలని తెలిపారు.

# శ్రీరాంపూర్ఓసీపీలో నిలిచిన బొగ్గు ఉత్పత్తి




ఎన్‌శ్రీరాంపూర్ నివాస్ న్యూస్ జులై 25

ఎడతెరిపిలేని వర్షాలతో శ్రీరాంపూర్ ఓపెన్ కాస్ట్ లో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది క్వారీలో మైనింగ్ పనులు పూర్తిగా ఆగిపోయాయి. ఓవర్ బర్డెన్ మట్టి తొలగింపు పనులు ఆగిపోయాయి. రెండు రోజుల్లో సుమారు 20వేల టన్నుల బొగ్గు ఉత్పత్తికి విఘాతం కలిగిందని సింగరేణి అధికారులు శుక్రవారం తెలిపారు. 1. 6 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టి వెలికితీత పనులు నిలిచిపోయాయని పేర్కొన్నారు.

# ఫీజు నియంత్రణ కోసం తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

హైదరాబాద్ నివాస్ న్యూస్ జులై 25ప్రైవేట్ ప్రొఫెషనల్ కాలేజీల ఫీజు ఫిక్సేషన్ పై కమిటీ ఏర్పాటు కమిటీ చైర్మన్ గా ప్రొఫెసర్ బాలకృష్ణ రెడ్డి (టి జి సి హెచ్ ఈ) 2025-28 ఫీజు గడువుకు సంబంధించి తాజా నిర్ణయం ఇతర రాష్ట్రాల విధానాలపై అధ్యయనం తర్వాత కమిటీ తదుపరి ఫీజు నిబంధనలపై తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు..



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

HIGHER EDUCATION DEPARTMENT – TAFRC - Appointment of Committee of Officers to suggest revised parameters for fee fixation in respect of Private Unaided Professional Institutions – Orders –Issued.

HIGHER EDUCATION (TE) DEPARTMENT

G.O.Ms.No. 29 Dated: 25-07-2025

Read the following:-

1. G.O.Ms.No.6 Higher Education (EC.2) Dept., dated:08.01.2007
2. From the AO TAFRC Lr.No.TAFRC/02/Meeting/Fee/2025-28/2005, dt:18.06.2025
3. G.O.Ms.No.26 Higher Education (TE) Dept., dated:30.06.2025

****

ORDER:


In the reference 2nd read above, the Telangana Admissions and Fee Regulatory Committee(TAFRC) has stated that the proposals for fee fixation submitted to TAFRC by the Private Unaided Professional Colleges for the block period of 2025-28 are at variance with the parameters, terms and conditions of the relevant Supreme Court and High Court, and TAFRC has recommended to appoint a Committee of Officers to examine the parameters for fee fixation and suggest revised parameters for fee fixation in respect of Private Unaided Professional Colleges, duly studying the process being followed in other State and keeping in view the relevant Supreme Court and High Court orders.

2. Government, after careful examination of the matter, hereby constitute a Committee of Officers to examine and propose appropriate parameters for fee fixation in respect of Private Unaided Professional Institutions. The Committee shall explore and identify relevant indicators and benchmarks to be considered for determining fee structures, keeping in view the practices adopted by other States, the relevant judgments of the Hon'ble Supreme Court and High Courts and other pertinent factors impacting the cost of education. The recommendations of the Committee shall be aimed at enabling the Telangana Admission and Fee Regulatory Committee (TAFRC) to discharge its regulatory mandate effectively in due course:-

| S.No. | Name of Officer | Designation |
|---|---|---|
| 1 | Prof.G.Balakista Reddy, Chairman, TGCHE | Chairperson |
| 2 | Smt.A.Sridevasena IAS, Commissioner of Technical Education | Member |
| 3 | Smt.N.Kshitija, IFS, Commissioner/Director, SCDD | Member |
| 4 | Sri M.Venkateshwar Rao, Director, State Audit Dept. | Member |
| 5 | Sri S.Devender Reddy, Director, DTCP | Member |
| 6 | Prof.Sriram Venkatesh, Secretary, TGCHE | Member Secretary |
| 7 | Prof.K.Venkateswara Rao, Registrar, JNTU, Hyderabad | Member |
| 8 | Prof.A.Krishnaiah, Dean & Faculty of Engineering, OU | Member |
| 9 | Any other members/ subject experts up to (2) members as desired by the Chairperson | |

# ఔను వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు!

## 19 ఏళ్ల విద్యార్థితో 38 ఏళ్ల మహిళ ప్రేమాయణం పెళ్లికి సమాజం అంగీకరించదని బెంగళూరు వెళ్లిపోయిన ప్రేమికులు



ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 25

చిత్తూరు అర్బన్ అతడికి 19 ఏళ్లు. ఆమెకు 38 ఏళ్లు. అయినా వాళ్లిద్దరూ ప్రేమలో పడ్డారు. ఈ సమాజం తమ పెళ్లిని అంగీకరించదని భావించి ఎవరికీ కనిపించనంత దూరానికి వెళ్లిపోదామనుకున్నారు. కానీ.. విధి అడ్డు తగలడంతో చేసేదేమీలేక ఎవరి ఇంటికి వాళ్లు వెళ్లిపోయారు. చిత్తూరు టూటౌన్ పోలీస్ స్టేషన్లో పరిధిలో ఈ ఘటన జరిగింది.

వివరాల ప్రకారం.. చిత్తూరుకు చెందిన యువకుడు(19) ఓ ప్రైవేట్ కాలేజీలో బీటెక్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. ఇదే కళాశాలలో నాన్–టీచింగ్ స్టాఫ్ మహిళ(38) పనిచేస్తోంది. ఈమెకు వివాహమవ్వగా.. భర్తతో విడిపోయి జీవనం సాగిస్తోంది. రోజూ కాలేజీకి వెళుతున్న విద్యార్థికి, ఆ మహిళతో పరిచయమైంది. అది కాస్తా ప్రేమగా మారింది. వీరిరువురి వయసు తేడా దాదాపు 20 ఏళ్లు ఉండటంతో తమ పెళ్లికి సమాజం ఒప్పుకోదని భావించిన వీరు మూడు రోజుల క్రితం ఎవ్వరూ తమకు అభ్యంతరం చెప్పని ఓ ప్రదేశానికి వెళ్లిపోవాలని నిర్ణయించుకున్నారు. అనుకున్నట్టే వెళ్లిపోయారు.

కానీ, ఇంతలో తమ కుమారుడు మూడు రోజులుగా కనిపించడంలేదని యువకుడి తల్లిదండ్రులు చిత్తూరు టూటౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసుగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తుండగా.. వీరి ప్రేమ విషయం బయటపడింది. సాంకేతిక ఆధారంగా వీరు బెంగళూరులో ఉన్నట్లు పోలీసులు గుర్తించి.. అక్కడి నుంచి ఇరువురినీ చిత్తూరుకు తీసుకువచ్చి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. సీఐ నెట్టికంటయ్య కౌన్సెలింగ్ ఇచ్చి తల్లిదండ్రులతో యువకుడిని ఇంటికి పంపించారు. ఆ మహిళ కూడా తన ఇంటికి వెళ్లిపోయింది.

# స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం కలెక్టర్లకు ఎస్ఈసీ ఆదేశాలు




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 25

తెలంగాణలో స్థానిక ఎన్నికల నిర్వహణ కోసం కలెక్టర్లకు రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) ఆదేశాలు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల కోసం జిల్లా స్థాయి ప్రణాళికలను సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ సిబ్బంది, కావాల్సిన సామగ్రి, సమాచారం నిర్ణీత నమూనాలో పంపించాలని సూచించింది.

# ఏసీబీ వాలలో మరో అవినీతి అధికారి



కృష్ణాజిల్లా మచిలీపట్నం నివాస్ న్యూస్ జులై 25

రూ.40వేలు లంచం తీసుకుంటూ ఏసీబీకి పట్టుబడ్డ ఆర్డీఓ సీసీ త్రినాథ్ ల్యాండ్ మ్యూటేషన్ కు సంబంధించిన ఫైల్ ని ప్రాసెస్ చేసేందుకు రూ.40వేలు డిమాండ్ చేసిన సీసీ త్రినాథ్..బి లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ పట్టుకున్న ఏసీబీ అధికారులు ఏసీబీ డీఎస్పీ సుబ్బారావు ఆధ్వర్యంలో దాడులు..

# అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు అందజేత

## ప్రజల కష్టాలు గుర్తించి స్పందించే పాలన రేఖను కాంగ్రెస్ పార్టీ అందిస్తోంది. ప్రభుత్వ విప్, డాక్టర్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్





సీరోల్ జూలై 25(నివాస్ న్యూస్) మండల కేంద్రంలో ఉప్పరిగూడెం గ్రామ పరిధి ఫంక్షన్ హాల్ నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఓ ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్ ముఖ్య అతిథిగా హాజరై, అర్హులైన కుటుంబాలకు రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో కొత్త యుగం మొదలైంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను కార్యరూపం దాల్చిస్తూ, ప్రతి పేద కుటుంబాన్ని ఆహార భద్రత కింద కవచంగా చుట్టేందుకు ప్రయత్నిస్తున్నాం అన్నారు. డాక్టర్ నాయక్, గత ప్రభుత్వాల వైఫల్యాలపై సూటిగా వ్యాఖ్యానిస్తూ, పది సంవత్సరాల పాటు బిఆర్ ఎస్ ప్రభుత్వం పేదల మనుగడ పట్ల ఎంత నిర్లక్ష్యం చూపిందో ప్రజలందరికీ తెలిసిందే. ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వకపోవడం, వేలాది గర్జనల్ని ఊడిన గాలిలా విసిరేసింది. ఇప్పుడు పరిస్థితి మారింది. ప్రజల కష్టాలు గుర్తించి స్పందించే పాలన రేఖను కాంగ్రెస్ పార్టీ అందిస్తోంది. అని విమర్శించారు. అర్హత ఆధారంగా, పార్టీలకు అతీతంగా, సామాజిక న్యాయానికి కట్టుబడి రేషన్ కార్డుల పంపిణీ జరుగుతున్నదని తెలిపారు. ఇది కేవలం బియ్యం పంపిణీ కార్యక్రమం కాదు.

ఇది పేదల మనోభావాలకు మర్యాద, వారి ఆకలికి అండగా నిలిచే ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. గతంలో మధ్యవర్తుల చేతుల్లోకి వెళ్లే బియ్యం, నేడు నేరుగా లబ్ధిదారుల తలుపుతట్టేలా మారింది. ప్రతి తిండి గింజలో ప్రభుత్వ నిబద్ధతను ప్రజలు గమనిస్తున్నారు. అని ఆయన వివరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకత్వం, మండల నాయకులు, అధికార ప్రముఖులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అయ్యో యామినిఎంత పని చేశావమ్మా ఖమ్మంలో కన్నీరు పెట్టించే ఘటన!

హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 25

హైదరాబాద్ గచ్చిబౌలి ప్రాంతంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. సాఫ్ట్వేర్ ఉద్యోగిగా పని చేస్తున్న యువతి ఇష్టం లేని పెళ్లి సంబంధాలు చూస్తున్నారని బాధతో ఆత్మహత్య చేసుకుంది.

చింతల యామిని (27) ఖమ్మం జిల్లాకు చెందిన ఈ యువతి.. గౌలిదొడ్డి ప్రాంతంలోని జేకే గ్రాండ్ హాస్టల్లో నివాసముంటూ గచ్చిబౌలిలో ఓ ప్రైవేట్ ఐటీ సంస్థలో సాఫ్ట్వేర్ ఇంజినీర్గా పని చేసేది. కొన్ని రోజులుగా ఆమె మనోవేదనలో ఉన్నట్లు స్నేహితులు చెబుతున్నారు.

ఇష్టం లేని పెళ్లి ఒత్తిడితో ఆత్మహత్య..

ఘటన జరిగిన రోజు యామిని తన స్నేహితులకు ఖమ్మం వెళ్లుతున్నానని చెప్పింది. ఆ తరువాత ఆఫీసుకు వెళ్లిన ఆమె స్నేహితులు సాయంత్రం హాస్టల్కి తిరిగి వచ్చినప్పుడు ఆమె గదిలో నుంచి స్పందన లేకపోవడంతో అనుమానం వచ్చి కిటికీ ద్వారా లోపల చూశారు. అప్పటికే ఆమె ఉరివేసుకొని చనిపోయినట్టు తెలుస్తోంది. వెంటనే ఈ విషాద వార్తను యామినికి దగ్గర కుటుంబ సభ్యులకు తెలియజేశారు. సమాచారం అందుకున్న గచ్చిబౌలి పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని..




పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు.

మృతురాలి తమ్ముడు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమికంగా వెలుగులోకి వచ్చిన సమాచారం మేరకు.. యామినిపై ఇష్టం లేని పెళ్లి సంబంధాల ఒత్తిడి ఉండటం వల్లనే ఆమె ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు అర్థమవుతోంది. కుటుంబ సభ్యుల తీరుతో ఆమె తీవ్రంగా మానసికంగా నలిగిపోయి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఉద్యోగం చేస్తున్న కూతురు చనిపోవటంతో కుటుంబ సభ్యులు తీవ్ర కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు. ప్రస్తుతం పోలీసులు దర్యాప్తును కొనసాగిస్తున్నారు.

# గూడూరు ప్రజల తీర్పుని అవమానపరిచే హక్కు వైసీపీకి లేదు!

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 25

గూడూరులో ఓటమిని తట్టుకోలేక... ఓటమిని గౌరవించలేక... ప్రజల తీర్పును తుంచేసే స్థాయికి వైసీపీ నేతలు మాటలు ద్వారా దిగజారారని తిరుపతి జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి కుంచం దయాకర్ విమర్శించారు.. శుక్రవారం ఉదయం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు .....ప్రజల ఓటుతో గెలిచిన ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ది "యమధర్మ పాలన" అంటారా? అంటే గూడూరు ప్రజలు యముని గెలిపించారా? ఇది ప్రజలపై చేసిన అగౌరవం కాదు అంటారా?

వాస్తవానికి గత ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో వైసీపీ నేతలే గూడూరును నరకం చేశారు. గంజాయి మాఫియా, మైనింగ్ మాఫియా, ఇసుక మాఫియా, రియల్ ఎస్టేట్ మాఫియా, మద్యం మాఫియా, సెటిల్‌మెంట్లు, బెదిరింపులు... ప్రజలు ఇంట్లో భయంతో ఉండే రోజులు మీరే తీసుకొచ్చారు. అసలు "యమధర్మ పాలన" అంటే అదే. ...ప్రజలు మీ పాలనను తిరస్కరించి మార్పు కోసమే టీడీపీకి అధిక మెజారిటీ ఇచ్చారు.

మీకు నీతి గురించి మాట్లాడే అర్హత లేదు. ఎమ్మెల్యే గెలిచిన నెల రోజుల్లోనే శాంతి చేకూర్చి, అవినీతికి అడ్డుకట్ట వేసే పాలన అందిస్తుంటే దాన్ని చూడలేక బిక్కుబిక్కుమంటున్నారు.. ప్రజల సాక్షిగా చెబుతున్నాం – వైసీపీకి ప్రజల తీర్పును అవమానించడమో, దానికి వ్యతిరేకంగా విష ప్రచారం చేయడమో ఆఖరి పరిణామం కలుగుతుంది. ఇకనైనా వైసీపీ



నేతలు తమ మాటలకు అద్దం చూపించుకోవాలి. లేకపోతే గూడూరు ప్రజలే తగిన బుద్ధి చెబుతారు.. గతంలో నియోజకవర్గంలోని దళితులను ఇబ్బంది పెట్టే వారిని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని కొంతమంది వైసిపి నాయకులు సునీల్ కుమార్ ని ఎత్తి పెట్టుకో ఉన్నారని ఇకనైనా వైసీపీ నేతలు బుద్ధి మార్చుకుని ప్రభుత్వానికి సహకరించి నియోజకవర్గం అభివృద్ధి బాటలో నడిచేందుకు తోడ్పాటు అందించాలని దయాకర్ కోరారు

# ఏసీబీ వలకు చిక్కిన అవినీతి చేప లంచం తీసుకుంటున్న అడ్డంగా దొరికిన సబ్ రిజిస్ట్రార్

ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 25 పక్కా ప్లాన్ తో అనంతపురంలోని సబ్ రిజిస్టర్ నారాయణస్వామి ఇంటి సమీపంలో రియాల్టర్ నాగేంద్ర నాయక్ నుంచి డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. సబ్ రిజిస్టర్ నారాయణస్వామి ఇంట్లో ఏసీబీ అధికారులు తనిఖీలు చేసి పలు రికార్డులు స్వాధీనం చేసుకున్నారు..




## ఆగస్టు 4 నుండి 5వ తేదీ వరకు మొబైల్ ఫోన్లు ఈ - వేలం



**తిరుపతి నివాస్ న్యూస్ జూలై 25**

తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు ఇతర అనుబంధ ఆలయాలలో హుండీ ద్వారా భక్తులు కానుకగా సమర్పించిన మొబైల్ ఫోన్లను ఆగస్టు 4 నుండి 5వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వ కొనుగోలు పోర్టల్ ద్వారా ఈ- వేలం వేయనున్నారు. ఇందులో ఐ ఫోన్లు, వివో, నోకియా, ఎల్‌వైఎఫ్, ఫిలిప్స్, సెల్కన్, మైక్రోమ్యాక్స్, రియల్ మీ, హువాయ్, టెక్నో, మోటోరోలా, కార్బన్, శామ్సంగ్, మోటోరోలా, ఒప్పో కంపెనీల మొబైల్ ఫోన్లు వున్నాయి. కొత్తవి/ఉపయోగించిన/పాక్షికంగా దెబ్బతిన్న మొబైల్ ఫోన్లు 73 లాట్లు ఈ-వేలంలో ఉంచారు. ఇతర వివరాలకు తిరుపతి లోని టీటీడీ మార్కెటింగ్ కార్యాలయాన్ని 0877-2264429 నంబరులో కార్యాలయం వేళల్లో, టీటీడీ వెబ్‌సైట్ www.tirumala.org లేదా రాష్ట్ర ప్రభుత్వ పోర్టల్ www.konugolu.ap.gov.in ను సంప్రదించగలరు.

## హైదరాబాద్ లో మరో కేబుల్ బ్రిడ్జి రూ.430 కోట్లు మంజూరు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 25**

హైదరాబాద్లో మరో తీగల వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది. రాజేంద్రనగర్ లోని మీరాలం చెరువుపై వంతెన నిర్మాణం కోసం రూ.430 కోట్లు కేటాయిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 2.65 కిలోమీటర్ల పొడవుతో నాలుగు లైన్ల కేబుల్ బ్రిడ్జి నిర్మించనున్నారు. ఇప్పటికే దీనికి సంబంధించి భూసేకరణ ప్రారంభించారు.


## రాష్ట్రంలో మరో కొత్త ఎయిర్పోర్ట్



**అదిలాబాద్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 25**

ఆదిలాబాద్ ఎయిర్పోర్టు ఏర్పాటుకు ఎయిర్ఫోర్స్ అంగీకారం తెలిపింది. రాష్ట్రం-ఎయిర్ఫోర్స్ కలిసి వినియోగించుకునేలా నిర్మించనున్నారు. మొదటిగా 900 ఎకరాలు సేకరిస్తారు. వరంగల్ ఎయిర్పోర్టు అభివృద్ధికి అదనంగా రూ.140 కోట్లు అవసరమై, ప్రభుత్వం ఆమోదించింది. త్వరలో నిధుల విడుదలకు చర్యలు మొదలయ్యాయి.

## గోదావరి ఉగ్రరూపం. ధవళేశ్వరం 175 గేట్లు ఎత్తివేత



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 25**

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి.గోదావరిలో వరద ప్రవాహం పెరగడంతో ధవళేశ్వరం బ్యారేజీ 175గేట్లు ఎత్తి 2,16,300 క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేశారు.తూర్పు గోదావరి జిల్లాలో లంక గ్రామాలు జలమయమయ్యాయి. లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన.


## కల్తీ కల్లు ఘటనలో 13కు చేరిన మృతుల సంఖ్య



**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 25**

నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన మరొక బాధితుడు హైదరాబాద్ - శేరిలింగంపల్లి కల్తీ కల్లు ఘటనలో అస్వస్థతకు గురై నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన బాధితుడు ఆడెపు విజయ్(35)

## అక్రమంగా సర్వదర్శనానికి తీసుకెళ్తూ పట్టుబడిన సెక్యూరిటీ



ప్రచురణార్థం

తేది: 25-07-2025


పై భక్తులు అందరూ Re-Entry ద్వారా ప్రవేశించినప్పుడు, TTD విజిలెన్సు అధికార్లు అనుమానం పై, విచారించగా, పై దళారుల గుట్టు రట్టు అయినది.

పై ముగ్గురు దళారుల మరియు TTD PSG సాయి కుమార్ లు భక్తులను "క్యూ లైన్లో లేకుండా నేరుగా ఉచిత దర్శనం" ఇప్పిస్తామని మోసగించినందున వారిపై, తిరుమల విజిలెన్స్ వారు తిరుమల II టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసు వారు పై నలుగురి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయుచున్నారు.

**తిరుమల నివాస్ న్యూస్ జూలై 25**

తిరుమల శ్రీవారి సర్వదర్శనానికి అక్రమ మార్గంలో భక్తులను తీసుకెళ్తున్న ఓ ప్రైవేట్ సెక్యూరిటీని టీటీడీ విజిలెన్స్ అధికారులు పట్టుకున్నారు. వైకుంఠ క్యూ లైన్ లోకి సుమారు 20 మందిని తీసుకెళ్తున్నట్లు గుర్తించారు. విజిలెన్స్ అధికారులు పోలీసులకు అప్పగించారు. తిరుమల పోలీసులు విచారణ చేస్తున్నట్లు సమాచారం.

## విశాఖ మెట్రో రైల్ టెండర్లు పిలిచిన ఏపీ ప్రభుత్వం.




**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 25**

అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ టెండర్ షెడ్యూల్ విడుదల.....విశాఖలో 3 కారిడార్లలో 46.23 కిలోమీటర్ల మెట్రోకు టెండర్లు....రూ.11,498 కోట్లతో విశాఖ మెట్రో రైల్ టెండర్లు.. విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది జంక్షన్ వరకు 34 కి.మీ. మొదటి కారిడార్.....గురుద్వారా నుంచి ఓల్డ్ పోస్టాఫీస్ వరకు 5 కి.మీ. రెండో కారిడార్.. తాడిచెట్లపాలెం నుంచి చినవాల్తేర్ వరకు 7 కి.మీ. మూడో కారిడార్...మూడు కారిడార్లలో 42 స్టేషన్లు నిర్మాణం చేయాలని పేర్కొన్న. ఏ ఎం ఆర్ సి.మూడేళ్ల కాలపరిమితిలో నిర్మాణం పూర్తి చేయాలని టెండర్ షెడ్యూల్

## ఎఫ్‌టిఎతో భారత్‌కు ప్రయోజనమే

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

న్యూఢిల్లీ : బ్రిటన్‌తో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం (ఎఫ్‌టిఎ) కుదుర్చుకోవడం ద్వారా భారత్‌కు ప్రయోజనమేనని ఆర్‌బిఐ గవర్నర్ సంజరు మల్హోత్రా పేర్కొన్నారు. ఈ ఒప్పందాన్ని తాను స్వాగతిస్తున్నానని చెప్పారు. బిఎఫ్‌ఎస్‌ఐ సమ్మిట్ మల్హోత్రా మాట్లాడుతూ.. ఇరుదేశాలు చేసుకున్న ఈ ఒప్పందం భారత ఆర్థిక వ్యవస్థలోని బహుళ రంగాల అభివృద్ధికి దోహదం చేయనుందన్నారు. ఇతర దేశాలతోనూ భారత్ ఇటువంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇటువంటి వాణిజ్య ఒప్పందాలు చేసుకోవడానికి భారత్ అమెరికాతో సహా పలు దేశాలతో వాణిజ్య చర్చలు కొనసాగిస్తోందని మల్హోత్రా అన్నారు.

## 5.4 కోట్ల ఇన్సూరెన్స్ కోసం కాళ్లు తీయించుకున్నడు

### బ్రిటన్లో నీల్ హాప్పర్ అనే డాక్టర్ నిర్వాకం

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 25**

లండన్: బ్రిటన్లో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. ఓ డాక్టర్ రూ.5.4 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బు కోసం తన రెండు కాళ్లను తీయించుకున్నాడు. విషయం బయటకు రావడంతో పోలీసులు అతనిపై కేసులు నమోదు చేశారు. యునైటెడ్ కింగ్‌డమ్‌లోని కార్న్‌వాల్ కు చెందిన డాక్టర్ నీల్ హాప్పర్.. వాస్కులర్ సర్జన్(రక్త నాళాల వ్యాధులు)గా పనిచేస్తున్నాడు. రాయల్ కార్న్‌వాల్ హాస్పిటల్స్ ఎన్ హెచ్‌ఎస్ ట్రస్ట్‌లో 2013 నుంచి 2023 వరకు విధులు నిర్వర్తించాడు. అతను అవీవా గ్రూప్ కంపెనీ, ఓల్డ్ మ్యూచువల్ కంపెనీల్లో ఇన్సూరెన్స్ తీసుకున్నాడు. ఆ డబ్బును ఎలాగైనా క్లెయిమ్ చేయాలని నిర్ణయించుకున్నాడు. అందుకోసం 2019లో తెలిసిన డాక్టర్ ద్వారా తన రెండుకాళ్లను తీయించుకున్నాడు.

సెప్సిస్ అనే ఇన్ఫెక్షన్ కారణంగా తన కాళ్లు తీయించుకున్నట్లు ఇన్సూరెన్స్ కంపెనీలకు తెలియజేశాడు. అవీవా గ్రూప్ కంపెనీలో సుమారు రూ. 2.47 కోట్లు, అలాగే..ఓల్డ్ మ్యూచువల్ ఇన్సూరెన్స్ కంపెనీలో సుమారు రూ. 2.42 కోట్లు మొత్తం రూ. 5.4 కోట్లు క్లెయిమ్ చేసేందుకు ప్రయత్నించాడు. అంతేగాక, మారియస్ గుస్తావ్‌సన్ అనే మరో




వ్యక్తితో కలిసి "యూనక్‌మేకర్" వెబ్‌సైట్ ద్వారా ఇతరులను బాడీ మాడిఫికేషన్ కార్యకలాపాలకు పాల్పడ్డాడు.

ఈ క్రమంలోనే ఇన్సూరెన్స్ కంపెనీలు.. నీల్ హాప్పర్ కు సెప్సిస్ ఇన్ఫెక్షన్ సోకలేదని గుర్తించారు. దానికి అతను సరైన ఆధారాలు చూపించలేదని, తమను మోసం చేసే ప్రయత్నం చేశాడని పోలీసులకు ఫిర్యాదు చేశాయి. దర్యాప్తులో అతను చేస్తున్న బాడీ మాడిఫికేషన్ కార్యకలాపాలను కూడా పోలీసులు గుర్తించారు. నీల్ హాప్పర్ ను అరెస్ట్ చేసి బుధవారం కార్న్‌వాల్ మేజిస్ట్రేట్స్ కోర్టులో హాజరుపర్చారు. విచారణలో నోరు మెదపకపోవడంతో అతడిని కోర్టు పోలీసు కస్టడీకి అప్పగించింది.

## హైదరాబాదులో కొనసాగుతున్న ఈడీ సోదాలు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 25**

హెచ్ఎండీఏ మాజీ డైరెక్టర్ శివబాలకృష్ణ, అక్రమాస్తుల కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ దూకుడు పెంచింది. ఆయన బినామీ పెట్టుబడులపై ఫోకస్ చేసింది. ఇందులో భాగంగా ఆయన పెట్టుబడులు పెట్టిన మూడు రియల్ ఎస్టేట్ కంపెనీలపై దాడులు నిర్వహిస్తున్నది. శ్రీకృష్ణ కన్‌స్ట్రక్షన్స్, క్వారీస్ స్పైసెస్, ఉదయ ఎస్ఎస్‌వీ ప్రాజెక్టులో ఈడీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. లక్డీకాపూల్, కొండాపూర్, రామంతాపూర్‌లోని కార్యాలయాల్లో సోదాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో అధికారాన్ని ఉపయోగించి అక్రమ అనుమతులు ఇచ్చి సోదరుడు నవీన్ కుమార్‌తో కలిసి పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టినట్లు ఈడీ గుర్తించింది. బినామీ పేర్లతో రూ.కోట్లలో రియల్ ఎస్టేట్ సంస్థల్లో పెట్టినట్లు తేలింది. కాగా, ఆదాయానికి మించి ఆస్తుల కేసులో శివబాల కృష్ణను ఈడీ ఇప్పటికే అరెస్టు చేసిన విషయం తెలిసిందే. రూ.250 కోట్ల మేర అక్రమ ఆస్తులను గుర్తించింది. ఇదే కేసులో ఈ నెల 2న శివబాలకృష్ణ సోదరుడు నవీన్ కుమార్ ఇండ్లపై ఈడీ అధికారులు దాడులు నిర్వహించారు. రాజేంద్రనగర్‌తోపాటు చైతన్యనగర్‌లోని వారి నివాసాల్లో సోదాలు జరిపారు. ఏసీబీ నమోదు చేసిన



ఆదాయానికి మించిన ఆస్తుల కేసు ఆధారంగా ఈడీ ఈసీఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నది. శివబాలకృష్ణ రూ.250 కోట్ల మేర ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నట్టు గత సోదాల్లోనే ఏసీబీ గుర్తించింది. 200 ఎకరాల వ్యవసాయ భూమితోపాటు ఇంటి స్థలాలు, విల్లా తదితర ఆస్తులు ఉన్నట్టు తేల్చింది.

## గూగుల్ మ్యాప్స్ చెప్పినట్టే వెళితేవరద నీటిలో మునిగిన కారు!

**హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 25**

కేరళలో ఘటన జలమయం అయిన రోడ్లు గూగుల్ మ్యాప్స్ ను ఫాలో అయ్యి ఇబ్బందుల్లో పడిన దంపతులు కాపాడిన స్థానికులు ఇటీవల కాలంలో గూగుల్ మ్యాప్స్ ను నమ్మి దారితప్పిన ఘటనలు చాలా జరుగుతున్నాయి. సగం నిర్మించిన బ్రిడ్జిలపైకి వెళ్లి ప్రమాదాలకు గురికావడం, అడవుల్లోకి వెళ్లడం వంటి వార్తలు వచ్చాయి. తాజాగా, ఇలాంటిదే మరో ఘటన చోటుచేసుకుంది. కేరళకు చెందిన జోసెఫ్ అనే వ్యక్తి భార్యతో కలిసి కారులో వెళుతూ గూగుల్ మ్యాప్స్ ను ఫాలో అయ్యి తీవ్రంగా ఇబ్బందిపడ్డారు. కేరళలో ప్రస్తుతం రుతుపవనాల కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కొట్టాయం ప్రాంతంలోని కడుతురుత్తి రోడ్లు జలమయం అయ్యాయి. కాగా, జోసెఫ్, ఆయన భార్య అదే సమయంలో కారులో అటుగా వచ్చారు. గూగుల్ మ్యాప్స్ లో చూపిస్తున్న




విధంగా కారు డ్రైవ్ చేసుకుంటూ వచ్చి వరద నీటిలోకి వెళ్లారు. కారు ముందు భాగం వరద నీటిలో మునిగిపోగా, వారిని స్థానికులు రక్షించారు. ఆ తర్వాత కారును బయటికి తీశారు

## వరంగల్ ఎయిర్ పోర్ట్ భూసేకరణకు రూ.205 కోట్ల నిధులు విడుదల

**వరంగల్ జిల్లా నివాస్ న్యూస్ జూలై 25**

జిల్లాలోని మామునూరు ఎయిర్ పోర్టు నిర్మాణ పనుల్లో భాగంలో రేవంత్ సర్కార్ కీలక ముందడుగు వేసింది. ఈ నిర్మాణ ప్రాజెక్టులో భాగంగా అవసరమైన 253 ఎకరాల భూసేకరణకు రూ.205 కోట్ల నిధులను విడుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిధులతో.. విమానాశ్రయ విస్తరణకు అవసరమైన రన్ వే, టెర్మినల్ బిల్డింగ్, ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ (ఏటీసీ), నావిగేషనల్ ఇన్స్ట్రుమెంట్ ఇన్స్టలేషన్ వంటి నిర్మాణాలు చేపట్టనున్నారు.

వరంగల్లోని మామునూరు విమానాశ్రయం గతంలో కొన్నేళ్ల క్రితం మూసివేతకు గురైన విషయం తెలిసిందే. దాని పునరుద్ధించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తోంది. ఇప్పటికే ఈ విమానాశ్రయ పరిధిలో 696 ఎకరాల భూమి ఉండగా, ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అదనంగా 253 ఎకరాలు అవసరమని మార్చి నెలలో గుర్తించింది. ఈ భూసేకరణ ప్రక్రియలో నక్కలపల్లి, గుంటూరుపల్లి, గాడిపల్లి గ్రామాలకు చెందిన 233 మంది రైతులకు సంబంధించిన భూములను గుర్తించిన సంగతి తెలిసిందే.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఈ ప్రాజెక్టు వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నారు. జీఎంఆర్ సంస్థ విధించిన 150 కిలోమీటర్ల దూర నిబంధన సడలించడంతో ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు తొలగాయి. ఈ విమానాశ్రయం A-320 రకం విమానాల కోసం ఇన్స్ట్రుమెంట్ ఫ్లైట్ రూల్స్ (ఐఎస్ఆర్) సామర్థ్యాలతో




అభివృద్ధి చేస్తున్నట్టు ఎయిర్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రణాళికలు సిద్ధం చేసింది.ఈ నిధులతో భూసేకరణ ప్రక్రియ వేగవంతం కానుంది. 30 నెలల్లో టెర్మినల్స్, రన్వే విస్తరణ పనులు పూర్తయ్యే అవకాశం ఉంది. ఈ అభివృద్ధి వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసే లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి దృష్టి సారిస్తున్నారు. అదనంగా, కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కు సమీపంలో ఉన్న ఈ విమానాశ్రయం పరిశ్రమల విస్తరణకు, రియల్ ఎస్టేట్ రంగ అభివృద్ధికి దోహదపడనుంది. హైదరాబాద్లో కనెక్టివిటీ కోసం నాలుగు లేన్ల రోడ్డు ప్రతిపాదనలు కూడా ఉన్న సంగతి తెలిసిందే.వరంగల్ విమానాశ్రయం రాకతో.. జిల్లా పెట్టుబడులను ఆకర్షిస్తుందని, ఉపాధి అవకాశాలను సృష్టించే అవకాశం ఎక్కువగా ఉంది. అలాగే కనెక్టివిటీని మెరుగుపరుస్తుందని పలువురు భావిస్తున్నారు. మెరుగైన విమాన ప్రయాణ సౌకర్యాలు వాణిజ్యం, పర్యాటకాన్ని పెంచుతాయి. జిల్లాను పరిశ్రమలు, వ్యాపారాలకు ఆకర్షణీయమైన గమ్యస్థానంగా మారే అవకాశం ఎక్కువగా ఉంది.

# సినీ నటుడు కమలహాసన్ ఎంపీగా ప్రమాణ స్వీకారం



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 25

సినీ నటుడు కమలహాసన్ రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణ స్వీకారం చేశారు దీంతో అభిమానులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. తమి ళంలో ప్రమాణస్వీకారం చేసి తమ భాష పై కమల్ మక్కువ చాటుకున్నారు. తమిళంలో ఆయన చేసిన ప్రమాణస్వీకారం పలువురిని ఆకట్టుకుంది. డీఎంకే పార్టీ మద్దతుతో కమల్‌హాసన్,రాజ్యసభ ఎంపీగా ఎన్నికైన విషయం విధితమే. ఇటీవల కన్నడభాషపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. చెన్నైలో ఓ సినిమా ప్రమోషన్ సమా వేశంలో కన్నడభాషను కించపరుస్తూ చేసిన వ్యా ఖ్యలు పెనుదుమారాన్ని రేకిత్తించాయి. కమల్‌హాసన్ క్షమాపణలు చెప్పకపోతే కర్ణాటకలో అతని సినిమాలను బ్యాన్ చేస్తామని కన్నడ ప్రజలు హెచ్చరించారు. అతనిపై పలు కేసులు కూడా నమోదు అయ్యాయి. మొదటినుంచి వివాదా స్పదకుడి కమల్‌హాసన్ పేరుంది. ఏదీఏమైనా ఆయన రాజ్యసభ ఎంపీగాఎన్నిక కావడం సినీ అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

# పుట్టిన చోటే శిశువులకు ఆధార్!



ఢిల్లీ/హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 25

చిన్నారులకు ఆధార్ తీసుకోవడానికి తల్లిదండ్రులు పడే కష్టాలకు స్వస్తి పలికేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు చేపట్టింది. పుట్టిన వెంటనే శిశువులకు ఆధార్ జారీ చేయాలని నిర్ణయించింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల్లో ప్రత్యేకంగా శిశు ఆధార్ సేవా కేంద్రాలు ప్రారంభించింది. జనన ధ్రువపత్రం, వేలిముద్రలు తీసుకుని అక్కడికక్కడే ఆధార్ కార్డు జారీ చేస్తారు.

# పీ4పై సీఎం చంద్రబాబు వీడియో కాన్ఫరెన్స్

## హాజరైన ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, అధికారులు - పీ4 లోగోను ఆవిష్కరించిన సీఎం చంద్రబాబు



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ జూలై 25

కుప్పంలో 250 కుటుంబాలను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటన పీ4 కార్యక్రమం ప్రజా ఉద్యమంలా సాగుతోంది. పేద కుటుంబాల సాధికారతే కూటమి ప్రభుత్వ లక్ష్యంతెలుగు ప్రజలు ఎక్కడున్నా కార్యక్రమంలో మమేకం కావాలి. కార్పొరేట్ సంస్థలు కలిసి వచ్చేలా చూసే బాధ్యత కలెక్టర్లదే.. స్థానిక ఎన్ ఆర్ ఐ.లు, పారిశ్రామికవేత్తలు దత్తత తీసుకునేలా చూడాలి. గ్రామాన్ని యూనిట్‌గా తీసుకుని స్థానికులు దత్తత తీసుకోవాలి.. బంగారు కుటుంబాల ప్రాధాన్యతలపై సర్వేను ఆగస్ 10 లోగా పూర్తి చేయాలి. ఆగస్ట్ 15 నాటికి 15 లక్షల కుటుంబాలను దత్తత తీసుకునేలా చూడాలి సీఎం చంద్రబాబు

# 3న కెవిపిఎస్ జిల్లా మహాసభ

మంగళగిరి : రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నటించిన హరిహర వీరమల్లు హిందూ ముస్లిముల మధ్య ఘర్షణలు పెట్టేలా ఉందని, చరిత్రలో లేని దానిని ఉన్నట్టుగా తీసిన ఈ సినిమాను రద్దు చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి డిమాండ్ చేశారు. కూటమి పాలనలో దళితులపై, ముస్లిములపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. మంగళగిరికి శుక్రవారం వచ్చిన ఆయన స్థానిక కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతూ బిజెపి పాలన సాగుతోందని, ముస్లిములు, దళితులు, గిరిజనులపై దాడులు విపరీతంగా పెరిగిపోతున్నాయని అన్నారు. అదే ధోరణి ఆంధ్రప్రదేశ్‌లోనూ కనిపిస్తోందని చెప్పారు. నూతన విద్యావిధానం అమలు వల్ల ప్రకాశం జిల్లాలో 15 ప్రభుత్వ పాఠశాలల మూతపడ్డాయని, వీటిల్లో 13 పాఠశాలలు దళిత ప్రాంతాలకు చెందినవేనని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలను దెబ్బతీసి కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలలకు ఉపయోగపడేలా ఉన్న ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రమోషన్‌లో రిజర్వేషన్లు అమలు చేయడం లేదని, రోస్టర్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా నాయకులు బి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వచ్చేనెల 3వ లేదీన కెవిపిఎస్ గుంటూరు జిల్లా 6వ మహాసభ మంగళగిరిలో జరుగుతున్న సందర్భంగా 'కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు – సామాజిక న్యాయం' అంశంపై సదస్సు నిర్వహిస్తామని, పాల్గొన్నారు.

# భారీ వర్షాలు పెరిగిన హుస్సేన్ సాగర్ నీటిమట్టం


## 513.24 మీటర్లకు చేరుకున్న నీటి మట్టం




హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 25

హుస్సేన్ సాగర్ పూర్తి నీటి మట్టం సామర్థ్యం 513.41 మీటర్లు ఇన్ ఫ్లో 1081 క్యూసెక్కులు ఔట్ ఫ్లో 789 క్యూసెక్కులు నిండు కుండల్లా ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జంట జలాశయాలు జంట జలాశయాల్లోకి భారీగా చేరుతున్న వరద నీరు.

# లొంగిపోయిన 51 మంది మావోయిస్టులు



హైదరాబాద్ నివాస్ న్యూస్ జూలై 25

ఛత్తీస్గఢ్ లో 51 మంది మావోయిస్టులు పోలీసుల ఎదుట లొంగిపోయారు. ఛత్తీస్గఢ్ లోని నారాయణపూర్, సుక్మా, బీజాపూర్, కాంకేర్ జిల్లాల్లో కలిపి మొత్తం 51 మంది ఆయుధాలు వీడినట్లు బస్తర్ ఐజీ సుందర్రాజ్ తెలిపారు. 2024 నుంచి ఇప్పటివరకు బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్ కౌంటర్లలో 185 మంది హతమయ్యారన్నారని ఐజీ సుందర్రాజ్ తెలిపారు..

# ప్రశ్నించేతత్వం అలవర్చుకోవాలి



నివాస్ న్యూస్ ప్రతినిధి

సంతనూతలపాడు : విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని జనవిజ్ఞాన వేదిక జాతీయ సలహాదారులు, ప్రముఖ వైద్యులు డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు పేర్కొన్నారు. మండలంలోని పేర్నమిట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శు క్రవారం ప్రకాశం జిల్లా జన విజ్ఞాన వేదిక శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ కొల్లా నాగేశ్వరరావు, జిల్లా అధ్యక్షులు చిగురుపాటి చిన్నాజి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేటీసీ పాపారాయుడు, విద్యా కమిటీ కన్వీనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 8,9,10 తరగతుల విద్యార్థులకు తమ గోల్ సెట్టింగ్ ఎలా చేసుకోవాలి, భవిష్యత్తులో మంచి మార్పుతో స్మార్ట్‌గా ఎలా చదవాలి అనే అంశాలపై వారు వివరించారు. అలాగే కూల్‌డ్రింక్ తాగటం వల్ల కలిగే అనర్థాల గురించి, వివిధ మార్కెట్లో దొరికే తినుబండారాలు వాటి దుష్పరిణామాల గురించి వివరించారు. విద్యార్థులు వైపు నుంచి కూడా చక్కటి స్పందన వచ్చింది. వారు డయాస్ మీదకు వచ్చి మాట్లాడి ఈ కార్యక్రమం తమకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అనేక కార్యక్రమాలు తమ పాఠశాలలో ఏర్పాటు చేయాలని విద్యార్థులతో పాటు ప్రధానోపాధ్యాయులు పార్వతి శాంతి, ఉపాధ్యాయులు కోరారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక నాయకులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉ పాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన తండ్రిని చంపినందుకు జీవితఖైదు



నివాస్ న్యూస్ ప్రతినిధి

పిడుగురాళ్ల : పెంచిన తండ్రిని హత్య చేసిన కేసులో ఒకరికి జీవిత ఖైదు, పెంచిన తల్లిపై దాడి చేసినందుకు పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ గురజాల పదో అదనపు కోర్టు జడ్జి శరత్‌బాబు శుక్రవారం తీర్పునిచ్చారు. వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన విశ్రాంత ప్రభుత్వ ఉద్యోగి అయిన మచ్చు యోహాను (71)కు పిల్లలు లేకపోవడంతో అతని తమ్ముడు కుమారుడైన అంబేద్కర్‌ను చిన్నప్పటి నుండి పెంచుకుంటూ పెళ్లి సైతం చేశాడు. అయితే చోరీలు, ఇతర చెడు పనులకు అలవాటు పడిన అంబేద్కర్ పలు కేసుల్లో నిందితుడిగా ఉన్నాడు. ఈ క్రమంలో అంబేద్కర్ మరో సోదరునికి యోహాను దగ్గరవుతుండడంతో ఆస్తి మొత్తాన్ని అతనికి రాసిస్తాడేమోనని యోహానుపై అంబేద్కర్ కక్ష పెంచుకున్నాడు. యోహానును హతమారిస్తే ఆస్తి తనదవుతుందని భావించి హత్య చేయాలని నిర్ణయించుకున్నాడు. గతేడాది ఫిబ్రవరి 21న పిడుగురాళ్ల పట్టణంలోని గాంధీ నగర్ రెండోలైన్‌లో ఉండే యోహానుపై కత్తితో దాడి చేసి హతమార్చాడు.

# నూతన సిడిపిఓ లకు నియామక పత్రాలు అందజేసిన మంత్రి సీతక్క

## టి.జి.పి.ఎస్.సి ద్వారా సి డి పి ఓ లుగా ఎంపికైన 23 మంది



హైదరా బాద్ నివాస్ న్యూస్

జూలై 25 సచివాలయంలో మంత్రి సీతక్క చేతుల మీదుగా నియామక పత్రాలు అందుకున్న 23 మంది సిడిపిఓ లు సిడిపివోలుగా నియామక పత్రాలు అందుకున్న అందరికీ అభినందనలు సిడిపిఓలు మహిళా శిశు సంక్షేమ శాఖ వెన్నెముక లాంటివారు మహిళా శిశు సంక్షేమ శాఖ సేవా దృక్పథంతో, మానవతతో పనిచేసే శాఖ వేల మంది పోటీ పడితే మీ 23 మంది ఉద్యోగాలు సాధించారు మీరంతా ఎంతో అంకితభావంతో ఉద్యోగాలు సాధించారు ఇదే అంకితభావంతో మీరంతా విధులు నిర్వహించాలి ఉన్నత విద్యావంతులైన మీరు మా శాఖలో చేరటం అభినందనీయం ఆరు సంవత్సరాల వరకు చిన్నారులు, గర్భిణీలు బాలింతలకు సేవ చేసే అదృష్టం మీకు దక్కింది శిశువులు మహిళల సంరక్షణతో పాటు దత్తత ప్రక్రియ, మహిళా సాధికారత వంటి అంశాలను నిర్వర్తించాల్సి ఉంటుంది అంగన్వాడి సేవలు పేద ప్రజలకు ఎంతో అవసరం అంగన్వాడీ లబ్ధిదారుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించే బాధ్యత మీదే మా శాఖలో ఇది కొత్త తరం అంగన్వాడీలకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సేవలను లబ్ధిదారులకు అందజేయాల్సిన బాధ్యత మీదే ముఖ్యమంత్రి గారి ఆలోచనల మేరకు అంగన్వాడీలను దేశానికి రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నాం అంగన్వాడిలో 57 రకాల ఆట వస్తువులు ఇచ్చాము వారంలో రెండు రోజులు ఎగ్ బిర్యాని పెడుతున్నాము పోషకార లోపాన్ని తగ్గించేందుకు పాలు గుడ్లు క్రమం తప్పకుండా సరఫరా చూస్తున్నాము చిన్నారులకు యూనిఫామ్స్ కూడా ఇస్తున్నాము మీరంతా అంకితభావంతో పనిచేయాలి కార్యాలయాలకే పరిమితం కాకుండా ఫీల్డ్ విజిట్ చేయాలి అంగన్వాడి సేవలు మెరుగుదలకు మీరు సలహాలు సూచనలు ఇవ్వవచ్చు ఎలాంటి రాజకీయ ఒప్పులకు లొంగాల్సిన అవసరం లేదు.. స్వేచ్ఛగా పనిచేయండి

# మౌలిక వసతుల ఊసే లేదు



నివాస్ న్యూస్ ప్రతినిధి

దేవీపట్నం, విఆర్.పురం, ఎటపాక విలేకరులు (అల్లూరి జిల్లా) : పోలవరం నిర్వాసితుల పునరావాస కాలనీల్లో మౌలిక వసతుల ఊసే లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావుతో కూడిన బృందం ఎదుట పోలవరం నిర్వాసితులు తమ గోడు వెళ్లబోసుకున్నారు. అల్లూరి జిల్లా దేవీపట్నంలోని చిన్నారి గండి కాలనీ, పెనికిలపాడు, సీతారాం కాలనీ, విఆర్.పురం మండలంలోని రామవరం, ఎటపాక మండలంలో నర్సింగపేట, రాయనపేట పునరావాస కాలనీల్లో సిపిఎం బృందం శుక్రవారం పర్యటించింది. ఆయా చోట్ల నిర్వాసితుల కష్టాలను తెలుసుకుంది. ఎటపాక మండలంలోని నర్సింగపేట, రాయనపేట పునరావాస కాలనీల్లో నివాసముంటున్న విఆర్.పురం మండలం గొందూరు, కొటారిగొమ్ము, శ్రీరామగిరి గ్రామాల నిర్వాసితులు తాము పడుతున్న ఇబ్బందులను బృందం తీసుకొచ్చారు. కాలనీల్లో రోడ్లు, డ్రెయినేజీ, వీధి దీపాలు లేవన్నారు. కరెంటు ఉన్నప్పుడే నీళ్లు వస్తున్నాయని, లేనిసమయంలో నీళ్లకు ఇబ్బందిగా ఉందని తెలిపారు. వీధిలైట్లు లేకపోవడంతో విష సర్పాల భయం వెంటాడుతోందన్నారు. తమను ఇక్కడికి అధికారికంగా తరలించలేదని, అందుకే రేషన్, పింఛను కోసం తిరిగి స్వగ్రామానికి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. భూమికి భూమి అప్పగించినా అవి వ్యవసాయానికి పనికిరాకుండా ఉన్నాయని వాపోయారు. తమ పేర్లతో ఆన్‌లైన్‌లోకి భూమిని ఎక్కించలేదని తెలిపారు. కాలనీలో బురదగా ఉందని, బ్లీచింగ్ చల్లాలని పంచాయతీ సిబ్బందిని కోరితే, స్వగ్రామాల నుంచి తెచ్చుకుని చల్లుకోండి అని బదులిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్వస్వం త్యాగం చేసిన తమపట్ల ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని వాపోయారు. రామవరంలో సిపిఎం బృందం ఎదుట నిర్వాసితులు తమ కష్టాలను తెలియజేశారు. తమ గ్రామంలో మొత్తం 270 పిడిఎఫ్ గృహాలు ఉన్నాయని, వాటిలో 104 గృహాలకు పోలవరం పునరావాస ప్యాకేజీ లేదని అధికారులు అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కు, చింతూరు ఐటిడిఎ పిఒకు ఎన్నిసార్లు అర్జీలు పెట్టినా ఫలితం లేకపోయిందన్నారు. 2022లో వచ్చిన పోలవరం బ్యాక్ వాటర్ వల్ల చెరువు గండి పడిందని, దాన్ని పూడ్చకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్టు తెలిపారు. దేవీపట్నం మండలంలోని చిన్నారి గండి కాలనీ, పెనికిలపాడు, సీతారాం కాలనీల వాసులూ తమ కష్టాలను బృందం దృష్టికి తీసుకొచ్చారు.

పోలవరం నిర్వాసితులను పట్టించుకోని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు

పునరావాస కాలనీల్లోని సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి : వి శ్రీనివాసరావు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం ప్రాజెక్టు నిర్మాణ విషయాన్నే ఆలోచిస్తూ నిర్వాసితులను పట్టించుకోవడం లేదని వి.శ్రీనివాసరావు తెలిపారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో ఆయన మాట్లాడుతూ నిర్వాసితులను త్రిశంకు స్వర్గంలో పెట్టినట్లు ఉందని, ఉన్న ఊరి నుంచి తరిమేసి ఎటువంటి సౌకర్యాలూ కల్పించకుండా పునరావాస కాలనీల్లోకి పంపారని అన్నారు. అంగన్‌వాడీ కేంద్రం, స్కూలు, హాస్పిటల్, రోడ్లు, డ్రెయినేజీ, వీధి దీపాలు వంటి కనీస వసతులు కల్పించకుండా నిర్వాసితులపై ఒత్తిడి తెచ్చి కాలనీల్లో పడేశారని తెలిపారు. పునరావాస కాలనీల్లోని సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పోలవరం జాతీయ ప్రాజెక్టు కోసం తమ సర్వస్వాన్ని వదులుకున్న నిర్వాసితులకు చెల్లించాల్సిన నష్టపరిహార విషయంలో మోసగిస్తున్నారని వివరించారు. సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు కె.లోకనాథం మాట్లాడుతూ పోలవరం నిర్వాసితుల ప్యాకేజీ విషయంలో అన్యాయం జరిగింద న్నారు. అందరూ కలిసికట్టుగా ఉద్యమిస్తే సమస్యలను పరిష్కరించుకో వచ్చని తెలిపారు. నిర్వాసితుల పక్షాన ఎర్రజెండా ఉందని భరోసా ఇచ్చారు. ఆయా చోట్ల జరిగిన కార్యక్రమాల్లో పార్టీ ఎఎస్ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు లోతా రామారావు, మట్ల వాణిశ్రీ, మర్లపాటి నాగేశ్వరరావు, విఆర్.పురం ఎంపిపి కారం లక్ష్మి, సంతోష్ కుమార్ పాల్గొన్నారు.

# రెండు రోజుల్లో గేట్లు ఎత్తే అవకాశం



నివాస్ న్యూస్ ప్రతినిధి

విజయపురిసౌత్ : నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ప్రాజెక్టుల నుంచి శ్రీశైలానికి భారీగా వరద వచ్చి చేరుతుండ టంతో శ్రీశైలం రిజర్వాయర్ నుంచి సాగర్‌కు 121400 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తు న్నారు. దీంతో రిజర్వాయర్ నీటిమట్టం వేగంగా పెరుగుతూ నిండుకుండను తలపిస్తోంది. ఈ క్రమంలో ప్రాజెక్ట్ అధికారులు ఆదివారం గేట్లు ఎత్తేందుకు సన్నాహాలు చేస్తున్నారు.సాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 కాగా శుక్రవారం సాయంత్రానికి 579 అడుగులు వద్ద ఉంది. ఇది 280.1200 టీఎంసీల సమానం. కుడి కాల్వ ద్వారా 511 క్యూసెక్కులు, ఎడమ కాల్వ ద్వారా 3972 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బిసి ఎఎంఆర్‌పి ద్వారా 1800 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ప్రధాన జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం నుంచి ఎటువంటి విద్యుత్ ఉత్పత్తి జరగటం లేదు. ప్రస్తుతం సాగర్ రిజర్వాయర్‌కు ఇన్‌ఫ్లోగా 121400 క్యూసెక్కులు వస్తుండడంతో 6283 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు.

# మరో నాలుగు రోజులు వర్షాలు

గుంటూరు జిల్లా ప్రతినిధి : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తీరం దాటడంతో శుక్రవారం జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఈ ప్రభావంతో వర్షాలు నాలుగు రోజులు కొనసాగుతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో వర్షాలు కొనసాగుతుండంతో సేద్యానికి ఆటంకంగా మారింది. వాయుగుండం తీరం దాటిన తరువాత పరిస్థితి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని నిజాంపట్నం హార్బర్‌లో మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేసారు. మత్స్యకారుల వేటకు వెళ్లరాదని హెచ్చరించారు. గురువారం ఉదయం నుంచి శుక్రవారం ఉదయం వరకు ఒక మోస్తరుగా వర్షాలు కురవగా శుక్రవారం సాయంత్రం నుంచి వర్షాలు ఉధృత రూపం దాలుస్తున్నాయి. అమరావతి, పెదకూరపాడు, బెల్లంకొండ, మంగళగిరి, తాడేపల్లి, పెదకాకాని, తాడికొండ, తుళ్లూరు, గుంటూరు, సత్తెనపల్లి తదితర ప్రాంతాల్లో ఒక మోస్తరు నుంచి భారీ వర్షం కురిసింది.

# అచ్చంపేట మండలం కొత్తపల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





అచ్చంపేటనివాస్ న్యూస్ ప్రతినిధి పల్నాడు జిల్లా అచ్చంపేట మండలంలోని కొత్తపల్లి గ్రామంలోఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకుని మై టిడిపి యాప్ లో స్వయంగా నమోదు చేసిన ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించిన ఎమ్మెల్యే ప్రజల సమస్యలు, అడిగితెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించడమే కాకుండా త్వరలో రానున్న కొత్త సంక్షేమ కార్యక్రమాలు గురించి వివరించిన ఎమ్మెల్యే ప్రతి గ్రామానికి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామన్న ఎమ్మెల్యే ప్రజల నుండి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే రానున్న రోజుల్లో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్న ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో మండల నాయకులు మరియు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

# సామాన్యుడికి పథకాలు అందే వరకు కష్టపడతాను : ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

శ్రీశైలం ప్రాజెక్టు : నివాస్ న్యూస్ ప్రతినిధి శ్రీశైలం నియోజకవర్గం లోని శ్రీశైలం మండలం ఒక్క సుండిపెంట గ్రామానికి మాత్రమే దాదాపు 13 కోట్ల నిధులను ఖర్చు పెడుతున్నామని, త్వరలో కాలనీకి నీటి కష్టాలు తీరుతాయని, అలాగే సామాన్యుడికి సంక్షేమ పథకాలు అందే వరకు కష్టపడతానని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. ముందుగా రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ త్రాగునీటి సరఫరా మరియు పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో 5.14 కోట్ల వ్యయంతో సుండిపెంట గ్రామమునకు మంచినీటి వసతి మరియు 100% ఏర్పాటు చేయుటకు అక్కమ్మ సెంటర్లో ఏర్పాటు చేసిన భూమి పూజ కార్యక్రమానికి శుక్రవారం హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నియోజకవర్గం లోని సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అందులో భాగంగా ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఏ మేరకు అందుతున్నాయో లేదో అని ప్రజలలో తిరిగి అడిగి తెలుసుకోవాలనే బాధ్యతను అప్పచెప్పారని అన్నారు. అలాగే సుండిపెంట కాలనీలో 29 కిలోమీటర్ల మంచినీటి పైపులైన్లకు శ్రీకారం చుట్టామని గతంలో ఆగిపోయిన పనులకు కూడా పూర్తి చేస్తామన్నారు. శ్రీశైల నియోజకవర్గంలో 150 కోట్ల మేరకు అభివృద్ధి సంక్షేమ పనులకు నిధులు ఖర్చు పెట్టామని, ప్రస్తుతం ఇప్పుడు ప్రారంభిస్తున్న ఈ మంచినీటి పథకానికి ఈ 150 కోట్లు అదనంగా ఖర్చు పెడుతున్నామన్నారు. గతంలో ఆగిపోయిన పనులకు కూడా పూర్తి చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వము మూడు ఓహెచ్ఎల్ఆర్ ట్యాంకులను మాత్రమే నిర్మించినదని వాటికి అనుసంధానం చేస్తూ కాలనీలో మంచినీటి సమస్యను 100% తీరుస్తామన్నారు.



గడిచిన ఏడాది కాలనీలో గతంలో కలుపుకొని ఎనిమిది కోట్లు అంతర్గత రోడ్లు, ప్రస్తుతం మంచినీటికీ 5.14 కోట్లు మొత్తం 13 కోట్ల నిధులను హెచ్చిస్తున్నామన్నారు. తల్లి వందనం సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ఒక యాప్ ను తయారు చేసిందని సామాన్య ప్రజలకు ఏమేమి పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకుంటుందని అన్నారు. గతంలో వైయస్సార్ పార్టీ చేసిన పాపాలను ఎత్తిచూపటమే మా ఉద్దేశమని తప్పు చేసిన వారిపై ఆధారాలతో సహా బయటపెట్టి జైలుకు పంపుతున్నామన్నారు. బాబు ష్యూరిటీ మోసం గ్యారెంటీ అనే కార్యక్రమం పెట్టి ప్రజలను పక్కదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ప్రభుత్వము అందిస్తున్న సంక్షేమ పథకాలపై అర్ధములేని మాటలు మాట్లాడుతున్నారని తెలిపారు.

# క్షయ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలి



ఆలమూరు నివాస్ న్యూస్ ప్రతినిధి క్షయవ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ డి.సాయి కిషోర్ అన్నారు. మండలంలోని చింతలూరులో "టిబి ముక్తి భారత్ అభియాన్" క్యాంపు ఆయన ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. దీనిలో భాగంగా టీబీ ముక్తి భారత అభియాన్ ఇంటెన్సిఫైడ్ క్యాంపెయిన్ కార్యక్రమం పై ప్రజలకు క్షయ వ్యాధి పట్ల ర్యాలీ చేసి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధి పట్ల అందరూ ప్రతి ఒక్కరూ అజాగ్రత్తగా ఉండవద్దని, ఇది ఒక అంటువ్యాధి అని ఆయన అన్నారు. ఏ వ్యక్తికైనా రెండు వారాల నుంచి దగ్గు జ్వరం రావడం, చాతిలో నొప్పి సాయంత్రం పూట చెమటలు పట్టడం, ఒక్కొక్కసారి దగ్గినప్పుడు రక్తం పడటం, ఆకలి మందగించడం, శరీరం క్రమేపి బరువు కోల్పోవడం వంటి లక్షణాలు ఉ ంటాయన్నారు. వీటిలో ఏ ఒక్క లక్షణం కనిపించిన స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్లోని ల్యాబ్ నందు సంబంధిత ఉచిత కళ్లి పరీక్షల ద్వారా వ్యాధి నిర్ధారణ చేయించుకోవాలన్నారు. ఏమైనా క్షయ వ్యాధి లక్షణాలు కనబడినట్లయితే వారిని ఆ వ్యాధిగ్రస్తులుగా గుర్తించటం జరుగుతుందన్నారు. అలాంటి వారికి పూర్తి కాల చికిత్స ఆరు నెలల పాటు నాలుగు రకాల మందులతో పూర్తిగా వ్యాధిని తగ్గించవచ్చునని ఆయన తెలిపారు. వ్యాధిగ్రస్తునకు ఆరు నెలల మందులతో పాటు నిక్షయ పోషణ యోజన కింద ప్రభుత్వం నెలకు రూ. 1000 చొప్పున ఆరు నెలలు మొత్తం మీద 6000 రూపాయలు అందజేస్తుందన్నారు. దీంతో మంచి పోషకాహారం తీసుకుంటూ వ్యాధి తొందరగా తగ్గే విధంగా రోగుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిబి సూపర్వజర్ కె.యస్.వి.రమణ, శ్రీనివాస్ రావు, సిహెచ్ఓ ఎంఎస్ఎన్ రెడ్డి, డిప్యూటీ హెచ్ఈఓ రాజా హక్కుల, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక భరోసాకు కుట్టు శిక్షణ : ఎంపీడీవో రాజు

ఆలమూరు నివాస్ న్యూస్ ప్రతినిధి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మహిళలకు ఆర్థిక భరోసా కోసం ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాలను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఏ.రాజు తెలిపారు. మండలంలోని చొప్పెల్ల ఉచిత కుట్టు శిక్షణ(టైలరింగ్) కేంద్రాన్ని శుక్రవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులు నిర్వహించే లీడర్లకు పలు సలహాలు, సూచనలు అందజేసి విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.



# జ్యోతి పూర్వాజ్.. సింపుల్ గానే హీటెక్కించేసింది



ఇన్స్టాగ్రామ్లో యాక్టివ్గా ఉండే నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోషూట్లతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది ఇన్స్టాగ్రామ్లో యాక్టివ్గా ఉండే నటీమణుల్లో జ్యోతి పూర్వాజ్ ఒకరు. నటిగా మాత్రమే కాకుండా, సోషల్ మీడియాలో గ్లామర్ ఫొటోషూట్లతో అందరి దృష్టినీ ఆకర్షిస్తోంది. ఆమె తాజా ఫోటోలు ప్రస్తుతం నెట్టింట్లో వైరల్ అవుతున్నాయి. రెస్టారెంట్లో కాఫీ లేదా వాటర్ గ్లాస్తో ముస్తాబైన ఈ ఫోటోషూట్ చాలా స్టైలిష్ గా, ఫ్రెష్ గా కనిపిస్తోంది. ఈ ఫోటోలలో జ్యోతి మరీ అందంగా మెరిసిపోయింది. రెడ్ నెక్ టాప్, ఓపెన్ హెయిర్ స్టైల్, లైట్ మేకప్లో ఆమె లుక్ చాలా ఆకట్టుకుంటోంది. మెగాస్టార్ చుట్టూ హనుమంతుల సందడి కళ్లలో వున్న సాఫ్ట్ ఎక్స్ప్రెషన్స్, స్మైలింగ్ ఆమె సౌందర్యాన్ని మరింత మెరిపించాయి. ముఖ్యంగా ఆమె నాచురల్ బ్యూటీకి సోషల్ మీడియా యూజర్లు ఫిదా అవుతున్నారు. ఇటీవల జ్యోతి పూర్వాజ్ కొన్ని టీవీ షోస్, యూట్యూబ్ ఇంటర్వ్యూల ద్వారా పాపులర్ అయింది. ఇప్పటికే కొన్ని చిత్రాల్లో సపోర్టింగ్ రోల్స్ చేసిందామె. అయితే మోడలింగ్, గ్లామర్ ఫొటోషూట్ల ద్వారా తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. ఇప్పుడు ఆమె వెబ్ సిరీస్లు, ఓటీటీ ప్రాజెక్టులపై ఫోకస్ పెట్టినట్టు తెలుస్తోంది. ఇన్స్టాగ్రామ్లో జ్యోతి పూర్వాజ్ కి ఫాలోయింగ్ భారీగానే ఉంది. ప్రతి ఫోటోపోస్ట్కు వేలల్లో లైక్స్, వందలలో కామెంట్స్ వస్తుండటంతో ఆమె క్రేజ్ ఏ స్థాయిలో ఉందో అర్థమవుతోంది. తన అందాన్ని బోల్డ్గా, కాన్ఫిడెంట్గా ప్రెజెంట్ చేస్తూ ఫ్యాషన్ ప్రపంచంలో ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటోంది. ఈ లేటెస్ట్ ఫోటోలు చూస్తుంటే.. ఆమె కెరీర్ కొత్త దిశలో సాగుతుందని, మరిన్ని అవకాశాలు ఆమె కోసం ఎదురుచూస్తున్నాయన్న నమ్మకాన్ని కలిగిస్తున్నాయి. సింపుల్ కానీ స్టైలిష్ లుక్స్లో కనిపిస్తున్న జ్యోతి, నటనతో పాటు గ్లామర్ ఆటిట్యూడ్ తో కూడా అలరిస్తోంది. త్వరలోనే ఓటీటీలు లేదా మ్యూజిక్ వీడియోల ద్వారా మరింతగా ప్రేక్షకుల మన్ననలు పొందే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఇస్మార్ట్ బ్యూటీకి ఈసారైనా హిట్ దక్కేనా?


మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన కావ్య థాపర్ ఆ తర్వాత హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. మోడలింగ్ తో కెరీర్ ను స్టార్ట్ చేసిన కావ్య థాపర్ ఆ తర్వాత హీరోయిన్ గా మారిన సంగతి తెలిసిందే. తెలుగులో అమ్మడు చేసిన మొదటి సినిమా ఈ మాయ పేరేమిటో. కానీ ఆ మూవీ ఆశించిన స్థాయిలో ఆడియన్స్ ను ఆకట్టుకోలేకపోయింది. కావ్య ఇండస్ట్రీలోకి వచ్చి ఇప్పటికే ఏడేళ్లు అవుతుంది. కానీ స్టార్డమ్ ను మాత్రం సొంతం చేసుకోలేకపోయింది. ఈ మాయ పేరేమిటో తర్వాత ఏక్ మినీ కథ సినిమా చేసి ఆ సినిమాను నేరుగా ఓటీటీలో రిలీజ్ చేసి మంచి హిట్ అందుకుంది. ఏక్ మినీ కథ తర్వాత వరుసగా సినిమాలు చేస్తూ ప్రేక్షకుల్ని మెప్పిస్తున్న కావ్య తెలుగుతో పాటూ తమిళంలో కూడా సినిమాలు చేస్తూ వస్తోంది. అయితే అన్ని భాషల్లో సినిమాలు చేస్తున్నప్పటికీ కావ్యకి పెద్దగా కలిసి వచ్చింది మాత్రం ఏం లేదు. దీంతో టాలీవుడ్నే నమ్ముకుని కావ్య సినిమాలు చేస్తూ వస్తోంది. రెండేళ్ల ముందు వరకు ఏడాదికి ఒక సినిమా చేసుకుంటూ వచ్చిన కావ్య, గతేడాది ఏకంగా నాలుగు సినిమాలు చేసింది. మాస్ మహారాజ రవితేజతో ఈగల్, సందీప్ కిషన్ హీరోగా వచ్చి ఊరు పేరు భైరవకోన, రామ్ పోతినేని తో డబుల్ ఇస్మార్ట్, గోపీచంద్ తో కలిసి విశ్వం సినిమా చేసింది. గతేడాది కావ్య నుంచి వచ్చిన నాలుగు సినిమాల్లో ఊరు పేరు భైరవకోన సినిమా తప్పించి మిగిలినవన్నీ డిజాస్టర్లుగానే నిలిచాయి. ఈ హ్యాట్రిక్



డిజాస్టర్లు కావ్య కెరీర్ పై చాలా ఎఫెక్ట్ చూపించింది. దీంతో అమ్మడికి ఆఫర్లు రాలేదు. ఆఫర్లు రాక కెరీర్లో గ్యాప్ తీసుకున్న కావ్య వెకేషన్ కు వెళ్లి మళ్లీ రీసెంట్ గానే తిరిగొచ్చింది. వెకేషన్ నుంచి వచ్చిన కావ్య ఇప్పుడు తిరిగి సినిమాలపై ఫోకస్ చేసింది. ఈ నేపథ్యంలోనే కావ్య ఓ సినిమాకు కమిటైనట్టు టాక్ వినిపిస్తుంది. ధమాకా డైరెక్టర్ త్రినాథరావు నక్కిన చేయనున్న అప్కమింగ్ ప్రాజెక్టులో హీరోయిన్ గా కావ్య ఎంపికైనట్టు ఫిల్మ్ నగర్ లో టాక్ వినిపిస్తోంది.

# పింక్ అందాల బాస్ పార్టీ బ్యూటీ

ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో మరియు కమర్షియల్స్ లో నటించి మెప్పించింది. మెగాస్టార్ చిరంజీవితో వాల్తేరు వీరయ్య సినిమాలో ఐటెం సాంగ్ చేయడంతో పాటు పలు సినిమాల్లో ఐటం సాంగ్స్ చేయడం ద్వారా సౌత్ ప్రేక్షకులకు సుపరిచితం అయిన బాలీవుడ్ ముద్దుగుమ్మ ఊర్వశి రౌతేలా. ఈ అమ్మడు మోడల్ గా కెరీర్ ను ఆరంభించి ఎన్నో సినిమాల్లో మరియు కమర్షియల్స్ లో నటించి మెప్పించింది.



# నివాస్ న్యూస్

## చీరలో అయేషా అందం..



ఈ స్టిల్ మామూలుగా లేదు ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఇప్పుడు టాలీవుడ్ లో గట్టిగా వినిపిస్తోన్న పేరు అయేషా ఖాన్. ఒక్క ఐటెం సాంగ్ తో టాలీవుడ్ లో విపరీతమైన క్రేజ్ ని ఈ బ్యూటీ సొంతం చేసుకుంది. మోడల్ గా, సోషల్ మీడియా ఇన్ ఫ్లూయెన్సర్ గా కెరియర్ స్టార్ట్ చేసిన అయేషా ఖాన్ హిందీలో ఓ ఆల్బం సాంగ్ లో నటించింది. ముఖచిత్రం మూవీతో టాలీవుడ్ లోకి హీరోయిన్ గా అడుగుపెట్టింది. ఈ ఏడాది శ్రీవిష్ణు హీరోగా వచ్చిన ఓం భీమ్ బుష్ మూవీలో ఓ కీలక పాత్రలో అయేషా ఖాన్ నటించింది. ఈ పాత్రకి మంచి గుర్తింపు వచ్చింది. విశ్వక్ సేన్ గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో ఐటెం సాంగ్ తో ఒక్కసారిగా అయేషా ఖాన్ అందరి కళ్ళు తనవైపు తిరిగేలా చేసుకుంది. ఆ సాంగ్ లో ప్రస్తుతం సోషల్ లో విపరీతంగా ట్రెండింగ్ అవుతోంది.